

నేటి దినపత్రిక

# సూర్య

శుక్రవారం
2 ఫిబ్రవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# బాబు వస్తేనే రాష్ట్రం బాగు



## రెండోరోజు కొనసాగిన 'నిజం గెలవాలి' కార్యక్రమం

## గుడ్లూరు మండలంలో మూడు కుటుంబాలను పరామర్శించిన నారా భువనేశ్వరి

కందుకూరు, మేజర్‌న్యూస్: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా రెండో రోజు నారా భువనేశ్వరి పర్యటన గుడ్లూరు మండలంలో కొనసాగింది. ముందుగా గుడ్లూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భువనేశ్వరిని చూసేందుకు వెల్లువలా తరలివచ్చారు. మహిళలు రోడ్డుకిరువైపులా బారులు తీరి స్వాగతం పలికారు. తొలుత గుడ్లూరులోని కర్పూరపు సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని నారా భువనేశ్వరి, టిడిపి కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆమెతో కలసి పరామర్శించారు. సుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మూడు లక్షల రూపాయల చెక్కును సుబ్రమణ్యం భార్య రమాదేవికి అందజేశారు. మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెబుతూ, సుబ్రహ్మణ్యం లాంటి కార్యకర్తలను పోగొట్టుకోవటం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. భువనేశ్వరి వెంట అనంతరం గుడ్లూరులో పువ్వాడి చిన వెంకయ్య కుటుంబాన్ని పరామర్శించారు. చినవెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు 3 లక్షల చెక్కును అందజేశారు. తదుపరి గుడ్లూరు మండలంలోని దారకానిపాడు గ్రామంలో చంద్రబాబు అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో మనోవేదనతో కన్నుమూసిన దగ్గుమాటి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, 3 లక్షల ఆర్థిక సహాయాన్ని, ఆయన భార్య కోటేశ్వరమ్మకు అందించారు.

### నేడు రాష్ట్రానికి తీరని అన్యాయం

ప్రస్తుత పరిస్థితుల్లో మిగతా 3లో







# సమతుల్యంగా కేంద్ర బడ్జెట్: మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ 47.66 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంటు 2024 బడ్జెట్‌లో అన్ని రంగాలకు సముచిత స్థానం కల్పించడం ద్వారా సమతుల్య బడ్జెటుగా ఉందని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బడ్జెట్‌ను పరిశీలిస్తే మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షల కోట్లు, రక్షణ శాఖకు రూ. 6.2 లక్షల కోట్లు, హెూం శాఖకు రూ.2.03 లక్షల కోట్లు, రైల్వే శాఖకు రూ. 2.55 లక్షల కోట్లు, ఆహార సబ్సిడీకి రూ.2.12 లక్షల కోట్లు, వ్యవసాయం - రైతు సంక్షేమానికి రూ.1.27 లక్షల కోట్లు, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.1.77 లక్షల కోట్లు, జాతీయ రహదారుల శాఖకు రూ 2.78 లక్షల కోట్లు, పౌర సరఫరాల శాఖకు రూ. 2.13 లక్షల కోట్లు, రసాయనాలు, ఎరువుల శాఖకు రూ.1.68 లక్షల కోట్లు, కమ్యూనికేషన్ శాఖకు రూ.1.37 లక్షల కోట్లతో పాటు తదితర అన్ని శాఖలకు కూడా సముచితంగా మిగతా 3లో

# గ్రానైట్ పరిశ్రమలపై దాడులు, అరెస్టులు ఉద్దేశపూర్వకం

- పారిశ్రామికవర్గాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం
- గ్రానైట్ యజమానుల అరెస్టులో కుట్ర
- ఫిర్యాదుదారులను అరెస్టు చేయడం కక్షపూరితం
- పోలీసుల తీరు హేయమైన చర్య
- రాజకీయ కక్షతోనే అధికారులతో వైసిపి గూండాలు
- కక్ష సాధింపులో భాగమే అరెస్టులు
- భయానక వాతావరణ సృష్టించడం కోసం అలజడి
- బాపట్ల పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రతిపక్ష పార్టీకి చెందిన పారిశ్రామిక వర్గాన్ని నిర్వీర్యం చేస్తూ కార్మికుల జీవనాన్ని పూర్తిగా దెబ్బతీశారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మార్టూరు గ్రానైట్ పరిశ్రమలపై మైనింగ్ అధికారులు వైసీపీ రౌడీలతో వచ్చి దాడులు నిర్వహించిన సంఘటనలో వారిని పోలీసులకు అప్పగించిన పారిశ్రామిక మిగతా 3లో






# అఖండ మెజారిటీతో స్వామిని గెలిపించుకుందాం

## మర్రిపూడి మండల నాయకులు, కార్యకర్తలతో దామచర్ల సత్య





మర్రిపూడి, మేజర్‌న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కొండపి ఎమ్మెల్యే స్వామిని మరోసారి అఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన భాధ్యత మనపై ఉందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. సోమవారం మర్రిపూడి మండలంలోని పలు గ్రామాల్లో, మన గ్రామానికి మన సత్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. కార్యకర్తలో నూతన ఉత్సాహం నింపారు. రాబోయే ఎన్నికలో తెదేపా విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. అందరికీ సమన్యాయం తెదేపాతోనే సాధ్యం అని సూచించారు. పలు గ్రామాల్లో సత్య ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వైసీపీ నుండి ఆగని వలసలు, టిడిపి గూటికి రూలింగ్ పార్టీ క్యాడర్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, స్టువర్ట్ పురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రాగాల ప్రసాద్, కర్రిఎద్దుల రామారావు గ్రామ పార్టీ అధ్యక్షులు గాజుల గాంధీ,రాష్ట్ర ఎస్టి సెల్ కార్యదర్శి చుక్కా పాల్ ఆధ్వర్యంలో బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతులు మీదుగా తెలుగుదేశం పార్టీ కండువ కప్పుకొని పార్టీ లో చేరారు.

## నూతన ఎంపీడీవో గా పర్రె విజయ శేఖర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన పర్రె విజయశేఖర్. నెల్లూరు జిల్లా కందుకూరు మండలం నుంచి బాపట్ల మండలం కి బదిలీ పై వచ్చిన నూతన ఎంపిడిఓ కి ఇఓపిఆర్ %డ% ఆర్డీ పులి శరత్ బాబు, మండల ప్రజా పరిషత్ కార్యా లయ పరిపాలన అధికారి జెబిఎస్ రజని, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## బచ్చు మధుకి నివాళులర్పించిన నరేంద్ర వర్మ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, స్టువర్ట్ పురం గ్రామానికి చెందిన బచ్చు మధు అనారోగ్యం తో మృతి చందగా ఆయన పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులార్పించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు.

## శ్రీ సాయిబాబా 28వ ప్రతిష్ట వార్షికోత్సవం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల క్రొత్త బస్ స్టేషన్ వద్ద గల శ్రీ షిరిడి సాయిబాబా వారి దేవాలయంలో బాబా వారి విగ్రహ ప్రతిష్ట జరిపి 28 సంవత్సరాలు అయినందున గురువారం నుండి సోమవారం వరకు బిక్షాటన కార్యక్రమం జరుగునని బాపట్ల శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి సభ్యులు తెలియజేశారు. గురువారం షిరిడి సాయిబాబా దేవాలయం నుండి భిక్షాటన కార్యక్రమం ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో గుంర్రెడ్డి శివ, కంచర్లపల్లి రాజ్యలక్ష్మి (అధ్యక్షులు) సెక్రటరీ ఓడా గోవిందరావు,కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు

## షర్మిల రోడ్ షో విజయవంతం చేయండి

- గంటా అంజిబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పటేల్ నగర్ ఫస్ట్ లైన్లో కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు స్వగృహం నందు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అంజి బాబు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రోడ్ షో బాపట్లకి చేరుకుంటుందని బాపట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రహదారి భద్రత అవగాహన సదస్సు



బాపట్ల, మేజర్‌న్యూస్: 35వ రహదారి భద్రత వారోత్సవాలు లో భాగంగా బాపట్ల జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో యెన్ జి ఓ హోమ్, బాపట్ల నందు ప్రైవేట్ విద్యాసంస్థలు, గూడ్స్, క్యాట్ మరియు ఆటో డ్రైవర్లకు అవగాహనా సదస్సును నిర్వహించారు.ఈ అవగాహ నా సదస్సు లో రవాణా శాఖ జిల్లా అధి, కారి ఆర్ సురేష్ ప్రమాదాలు జరగ డానికి గల కారణాలను వివరించారు మరియు రహదారి భద్రత మన అందరి భాద్యత అనే లక్ష్యం తో ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ వాహనదా రులు తప్పని సరి గా సీట్ బెల్ట్ ధరించాలని, వాహన దారులు వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ వినియోగించరాదు,మద్యం సేవించి, నిర్లక్ష్యంగా వాహనం నడప రాదు, పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదని తెలియజేశా రు.ఈ కార్యక్రమమునకు రవాణా శాఖ జిల్లా అధికారి ఆర్. సురేష్, మోటార్ వాహన తనిఖీ అధికారులు సిహెచ్ రామ్ బాబు, డిబివి రంగారావు, సహా య మోటార్ వాహన తనిఖీ అధికారులు పి.అంకమ్మ రావు,బి. కిషోర్ బాబు, ఏపీ ఎస్ ఆర్టిసి డిపో మేనేజర్ పాల్గొన్నారు.

## ఆక్వా కల్చర్ విద్యార్థులు 28 మందికి మల్టీ నేషనల్ ఆక్వా కంపెనీల్లో ఉద్యోగాలు



నగరం, మేజర్‌న్యూస్: ఆక్వా కల్చర్‌లో లాంగ్‌టర్మ్ ఇంటర్న్‌షిప్ శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం మంచి శిక్షణతోపాటు అమెరికా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, మలేషియాలాంటి ఇతర దేశాల్లో మెరుగైన శిక్షణకు పంపుతామని లక్షిత బయోరిసోర్సెస్ సిఇఓ ఎ. నగేష్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో జంతుశాస్త్ర, ఆక్వా కల్చర్ ఆధ్వర్యంలో ఉద్యోగ పత్రాలు అందజేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం 6వ సెమిస్టర్‌లో లాంగ్‌టర్మ్ ఇంటర్న్‌షిప్‌లో శిక్షణ పొందిన 32 మంది విద్యార్థుల్లో 28 మంది మల్టీ నేషనల్ ఆక్వా కంపెనీలైన రాయల్ మెరైన్, వాటర్ బేస్, అబాడ్‌లాంటి ఆక్వా కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించటం గొప్ప విజయమన్నారు. నైపుణ్య శిక్షణ అందించిన బాపట్ల స్కిల్ కళాశాల వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఆక్వా కల్చర్ డిగ్రీ చదువుతూ ఉద్యోగాలు సాధించటం గర్వంగా వుందని, మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం సిఇఓ ఎ. నగేష్‌బాబును కళాశాల సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో ఐక్యుఏసీ కో ఆర్డినేటర్ ఆర్. ప్రసన్నబాబు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె. సురేష్‌బాబు, శ్రీదేవి, బి. అనూరాధ, సిహెచ్. సుధీర్, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి: ఏపీటీఎఫ్ డిమాండ్




బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వివిధ మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని ఈ విధానాన్ని విడనాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు షేక్ జిలాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ ముందు గురువారం జరిగిన ధర్నా కార్యక్రమానికి బాపట్ల జిల్లాశాఖ అధ్యక్షులు ఏ శేఖర్ బాబు అధ్యక్ష వహించారు. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి పి.డి సోషలిజం మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ తక్షణమే అమలు చేయాలని, బదిలీలు పదోన్నతులను వెంటనే చేపట్టాలని ,పిఎఫ్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉద్యోగ ఉపాధ్యాయులకు లాగా ఏపీపీఎస్సీ పరీక్షకు వయోపరిమితిని సడలించి మున్సిపల్ ఉపాధ్యాయులకు కల్పించాలని, డిమాండ్ చేశారు. రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు వై నేతాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని నూతన పాఠశాలలు నెలకొల్పాలని, క్రొత్త డిఎస్సీ ప్రకటించి ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయ పోస్టులు తక్షణం భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో బాపట్ల జిల్లాశాఖ సబ్ కమిటీ సభ్యులు జంపాని శ్రీనివాసరావు, బి.నాగాంజనేయులు, డి.రవి, చెంచు రామారావు, చెన్నకేశవులు,కోటయ్య,రాష్ట్ర కౌన్సిలర్లు తేలప్రోలు శ్రీనివాసరావు, మాడుగుల కిషోర్ బాబు, మండలశాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రహంతుల్లా,వెంకటరత్నం, ప్రశాంత్ , నారాయణ, ప్రసాద్ మండలశాఖల కార్యకర్తలు, ఉపాధ్యాయులు చీరాల, బాపట్ల, రేపల్లె మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

## వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా రాయన ప్రసాదరావు నియామకం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బీసీల్లోని అన్ని కుల సంఘాలను కలుపుకుంటూ వారి ఐక్యతకు కృషి చేస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల పట్టణం విశ్వశాంతి స్కూలు సమీపంలోని కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా రాయన ప్రసాదరావును నియమిస్తూ ఎంపిక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు నాయకత్వంలో కమిటీలను నియమిస్తూ వారి సమస్యల పరిష్కారంపై కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలు,25 మండలాల్లోని అన్ని గ్రామ స్థాయిల్లో కమిటీల నియామకాలు చేస్తున్నామన్నారు. ఆసక్తి తో పని చేసే బీసీ నాయకులను తమ సంఘంలోనికి ఆహ్వానిస్తున్నామన్నారు. వేమూరి నియోజకవర్గం అధ్యక్షుడు రాయన ప్రసాదరావుకు ఇప్పుడున్న కమిటీ సహకరించాలని సభ్యులకు సూచించారు. బీసీల సమస్యలపై నిరంతరం పోరాడటమే తమ లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు, జిల్లా న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజన్, జిల్లా కార్యదర్శులు మారం రవి కుమార్, ఎన్ఎస్పి రాజు, ఈడే శ్రీనివాసరావు, నేతలు వై సాంబయ్య, రఘురామయ్య, జే కిశోర్, జే నరేష్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ సన్మాన సభ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఎన్జీ హోమ్ లో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ నందు 35 సంవత్సరములు సేవలు అందించిన పెట్లూరి హనుమంతరావు బాపట్ల శాఖ అధికారిగా పదవీ విరమణ సందర్భంగా ఆ బ్యాంకు రీజినల్ మేనేజర్ వీరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన బాపట్ల ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. పలువురు ప్రముఖ ఖాతాదారులు ఆయన సేవలు పొందడం అదృష్టమని, డ్వాక్రా మహిళలకు అందించిన సేవలు గురించి, ముఖ్యంగా పొదుపు ఖాతాల గురించి అందించిన విశేష అవగాహన నిర్వచనీ యమని ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమంలో యూనియన్ లీడర్ బోడ శ్రీనివాసరావు, అధికారులు ఆంజనేయులు, సుభాష్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకి ఊహక్కు పట్టాలు పంపిణీ చేసిన కోన



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో బాపట్ల మండలం నరసాయపాలెం పరిధిలోని ఆది ఆంధ్ర తినంట్స్ కార్పొరేటివ్ సొసైటీ కింద ఉన్న 110 లబ్ధిదారులకు 54ఎకరాల 51 సెంట్లు భూమిని పూర్తి హక్కులతో ఆర్డిఓ రవీందర్, ఐసిడిఎస్ పిడి చిన్నం సుధారాణి చేతుల మీదగా రైతులకు పట్టాల పంపిణీ చేసిన అనంతరం మూలపాలెం గ్రామ ప్రజలకు నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద 97 కుటుంబాలకు ఇల్లు పట్టాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు కోన రఘుపతి పాల్గొన్నారు.

## వేదాల మురళీమోహన్‌కు డాక్టరేట్

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం గ్రామానికి చెందిన వేదాల మురళీమోహన్‌కు తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈయన కృష్ణా జిల్లా, మోపిదేవి బీసీ సంక్షేమ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. చిన్నపిల్లల మానసిక స్థితిపై



రస్కిన్‌బాండ్ ఇంగ్లీషు సాహిత్యంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. తిరుపతి ఎస్వియు ఆర్ట్స్ కళాశాల ఇంగ్లీషు శాఖ ప్రొఫెసర్ పి. ఉషారాణి నేతృత్వంలో డాక్టర్ మురళీమోహన్ ఈ పరిశోధనను సమర్పించారు.





## బాబు వస్తేనే రాష్ట్రం బాగు

**మొదటి పేజీ తరువాయి** రాష్ట్రానికి తీరని అన్యాయం ద్రోహం జరిగాయని భువనేశ్వరీ పేర్కొన్నారు. మళ్లీ బాబు వస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది, యువతకు ఉద్యోగాలు వస్తాయి. ప్రతి ఒక్కరికి తప్పకుండా మేలు జరుగుతుందిఅన్నారు. మహిళలు యువత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. అనంతరం నిజంగెలవాలి ఉదయగిరి నియోజకవర్గంలో ప్రవేశించింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు టిడిపి ఇన్చార్జ్ బి.విజయ్ కుమార్, మాజీ శాసనసభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు దివి సౌభాగ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గుడ్లూరు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### 2వ రోజుకు చేరిన ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రకాశం భవనం వద్ద ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 2వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలు జిల్లా సహాధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన రెండవ రోజు కార్యక్రమాని జిల్లా ప్రధానకార్యదర్శి డి.వీరాంజనేయులు ప్రారంభించారు. డి. వీరాంజనేయులు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 11వ పిఆర్సి అరియర్ బకాయిలు 6246 కోట్లు డి ఎ బకాయిలు 6020 కోట్లు, పిఎఫ్ బకాయిలు వెయ్యి కోట్లు, ఏపీ జి ఎల్ ఐ 330 కోట్లు, సరెండర్ లీవ్ బకాయిలు 4500 కోట్లు, సిపిఎస్ 80 శాతం అరియర్ బకాయిలు 2500 కోట్లు మొత్తము కలిపి 20 596 కోట్లు పెండింగ్ ఉన్నాయని అన్నారు తక్షణమే ఉద్యోగులు ఉపాధ్యాయులకు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కాలం సుబ్బారావు, జిల్లా సహా అధ్యక్షులు సిపిఎస్ కన్వీనర్ షేక్ అబ్దుల్, యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కార్యదర్శి పి.బాలవెంకటేశ్వర్లు, డి.వెంకట్‌రెడ్డి, టి రాజశేఖర్,యమ్ బాలరాజు, రాష్ట్ర కౌన్సిలర్ జి కోటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డీకే బాబు, పెన్షనర్స్ గౌరవ అధ్యక్షులు టివిఆర్ సుబ్బారావు, జిల్లా కార్యదర్శి సుదనగుంట నరసింహరావు, ప్రధాన కార్యదర్శిరామ్ బాబు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. శ్రీను, యుటిఎఫ్ ఒంగోలు టౌన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ, రసూల్, సిపిఎస్ సభ్యులు ఎస్ కామేశ్వరరావు, ఆర్. నారాయణ, వైఎస్ఎన్ జ్యోతి, టి. నిర్మల, ఎం. సంధ్యారాణి, డి. నాగలక్ష్మి, కృపారావు, ఎస్కె ఖాసీం పాలడుగు వెంకటేశ్వర్లు, డి. నారాయణ రెడ్డి, రామారావు, గంగాధర్, ఎస్‌కే ఖాసింసా, రోశయ్య, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో రైతన్నలు దగా....కుమార స్వామి

### రైతు పక్షపాతినని చెప్పుకోవడం హాస్యాస్పదం

### కలెక్టరేట్ వద్ద బిజేపి కిసాన్ మోర్చా ధర్నా, డిఆర్వోకి వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జగన్ పాలనలో రైతన్నలు దగా పడ్డారని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి విమర్శించారు. గురువారం కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రకాశం భవనం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాకు హాజరైన రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ ఇటీవల మిచౌంగ్ తుఫాన్ కారణంగా, ప్రకాశం జిల్లాలో మిర్చి, వరి, మొక్కజొన్న, పొగాకు, కంది, సజ్జ, వేరుశనగ, అలసంద, పెసలు, అరటి తోటలు, కూరగాయల పంటలు దెబ్బతిన్నా, ప్రభుత్వము ఇంతవరకు రైతు పక్షపాతినని చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. రైతులకు జగన్మోహన్ రెడ్డి చేసింది శూన్యం అన్నారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమార్ స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురవరం వీర రాఘవ రెడ్డి, రమేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ఇన్చార్జ్ మురళి కృష్ణ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, జోనల్ ఇంచార్జ్ పరుచూరి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షలు ఆదినారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్, జిల్లా కిసాన్ కార్యదర్శి పువ్వాడి నారాయణ, కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిఆర్వోకి శ్రీలతకు వినతి పత్రం అందజేశారు.

## నూతన ఎస్పీగా పరమేశ్వరరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా పరమేశ్వ రరెడ్డిని నియమిస్తు గురువారం రాష్ట్రప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. ప్రస్తుత ఎస్పీ మల్లికగర్గ్ అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు.

## 11న 'బిసీల భరోసా బాట'

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 11వ తేదీన ప్రకాశం జిల్లా రజక సాధికార కమిటీ ఆధ్వ ర్యంలో బిసీల భరోసా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా రజిక సాధికార కమిటీ సభ్యులు తెలియజేశారు. గురువారం ఒంగోలు నియోజకవర్గ టీడీపీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు పొదిలి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు హరికొండ ప్రసాద్, కనిగిరి బాల వెంకట రమణ, మర్రిపూడి శ్రీను, బీమవరపు యలమంద, విజ్జెపల్లి జగదీష్‌లు కార్యక్ర మానికి సంబంధించిన పూర్తి వివవరాలను తెలియజేశారు.

ఈనెల 11వ తేదీన గుంటూరు రోడ్డులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బిసీల భరోసా బాట కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దువ్వారపు రామారావుతో పాటు ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బిసీలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.



## గ్రానైట్ పరిశ్రమలపై దాడులు, అరెస్టులు ఉద్దేశపూర్వకం

**మొదటి పేజీ తరువాయి** యజమానులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడాన్ని ఎమ్మెల్యే ఏలూరి తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు ఉద్దేశపూర్వకంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఫ్యాక్టరీలపై దాడులు నిర్వహించారని మండిపడ్డారు. మారణాయుధాలు, కారం పొట్లాలు కర్రలతో వచ్చిన వారిని వదిలి వారిపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన పరిశ్రమల యజమానులు తెలుగుదేశం పార్టీ నాయకుల పై కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. వేలాదిమంది కార్మికులతో పాటు ఇతర రాష్ట్రాల కార్మికులకు జీవనాన్ని అందిస్తున్న పరిశ్రమలపై ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు. ప్రభుత్వ చర్యలతో గ్రానైట్ పరిశ్రమ మూతపడే దిశగా తీసుకెళ్లిన ఘనత ఈ ప్రభుత్వ పెద్దలకే దక్కుతుందన్నారు. తక్షణమే మైనింగ్ అధికారులు కక్ష సాధింపు దాడులను నిలిపివేసి పారిశ్రామిక రంగం ఉన్నతికి తోడ్పాటు అందించాలన్నారు.ప్రశాంతంగా ఉన్న పర్చూరు నియోజకవర్గంలో ఒక భయానక వాతావరణ సృష్టించి ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి అలజడి రేపేందుకు కుట్ర జరుగుతుందన్నారు.

### ఫిర్యాదు చేసిన వారిపై కేసులా...?

మార్టూరు గ్రానైట్ పరిశ్రమలలో మైనింగ్ అధికారులతో వచ్చిన వైసీపీ రౌడీ మూకలపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన గ్రానైట్ యజమానులపై కేసులు నమోదు చేయడానికి పోలీసులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మారణాయుధాలతో వచ్చిన వారిని వదిలి గ్రానైట్ యజమానులను దొంగలుగా ముద్ర వేసి వారి ఫిర్యాదు తీసుకోకుండా వారిపైన కేసులు నమోదు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. అధికార పార్టీకి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీ నాయకులపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నానని దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించడం, వారు చెప్పిన విధంగా ప్రతిపక్ష పార్టీలను ఇబ్బందులు గురి చేయడం ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చ అన్నారు.

### ఉద్దేశపూర్వకంగా అరెస్టులు.. కాలయాపన

రాజకీయ ఒత్తిడిలకు తొలొగ్గి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల పరిశ్రమలపై దాడులు చేసి అరెస్టు చేశారని కేసును కోర్టులో ప్రవేశపెట్టడంలోనూ జాప్యం చేశారని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ఈనెల 30వ తేదీన సాయంత్రం ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన గ్రానైట్ పరిశ్రమ యజమానులు,పార్టీ నాయకులను స్టేషన్ లో బలవంతంగా ఉంచి రాత్రంతా స్టేషన్లోకూర్చోబెట్టారన్నారు.మరుసటి రోజు 31వ తేదీన ఉదయం 7 గంటలకు అద్దంకి కోర్టుకు తీసుకువెళ్లి మధ్యాహ్నం 2.30 గంటల వరకు రిమాండ్ నిమిత్తం హాజరు పరచకుండా పోలీసులు ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేశారన్నారు. దీని వెనుక కుట్ర కోణం దాగి ఉందన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు రాజకీయ పక్షపాతం లేకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పోలీసులపై నమ్మకాన్ని పెంచాలని హితోవు పలికారు.

## సమతుల్యంగా కేంద్ర బడ్జెట్: మాగుంట

**మొదటి పేజీ తరువాయి** కేటాయింపులు చేడంద్వారా సమతుల్య బడ్జెటుగా ఉంది. రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి వడ్డీ రహిత రుణాలకు కేటాయింపు, 1.04 కోట్లు మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షకు, యువత కోసం కార్పస్ ఫండ్, పి.యం. ఆవాస్ యోజన పథకం క్రింద 3 కోట్ల గృహాల నిర్మాణం, టాక్సు శ్లాబులు, ఎగుమతి దిగుమతి సుంకాలలో మార్పు లేకపోవడం, 149 క్రొత్త విమానాశ్రయాల నిర్మాణం, 3 పెద్ద రైల్వే కారిడార్ల ఏర్పాటు, వందే భారత్ - అమృత్ భారత్ రైళ్ళ పెంపుదల, మార్కెటులోకి భారత్ రైస్ విడుదల, ఏడు లక్షల వరకు పన్ను మినహాయింపు, మరిన్ని నగరాలలో మెట్రో సర్వీసులు ఏర్పాటు, మరిన్ని మెడికల్ కాలేజీలు ఏర్పాటు, 5 సమీకృత ఆక్వా పార్కులు, వచ్చే 5 ఏండ్లలో రెండు కోట్ల ఇండ్ల నిర్మాణం, 11.8 కోట్ల అన్నదాతలకు ఆర్థిక సహాయం, 4 కోట్ల రైతులకు పంట భీమ ఏర్పాటు ముఖ్యాంశాలు. విభజనతో ఆర్థికలోటులో వున్న ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేకంగా అన్ని విషయాలో తప్పక న్యాయం చేస్తారని ఆశిస్తూ భారత ప్రధాని మోడీకి ి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

### బహిరంగ ప్రకటన

బాపట్ల జిల్లా కొల్లూరు మండలం, పెసర్లంక గ్రామ వాస్తవ్యుడు వెలివల నాంచారయ్య గారి కుమారుడు వెలివల ముత్తయ్య వ్రాయించి ఇచ్చినది ఏమనగా, నేను బాపట్ల జిల్లా, కొల్లూరు మండలం, ఈపూరు శివారు ఈపూరులంక గ్రామమునకు చెందిన సర్వే నెంబరు 458-2రులో య 0-30 సెంట్లు సర్వే నెం 458-3రు లో య 0-32 సెంట్లు, సర్వే నెంబర్ 458-4రులో య 0-32 సెంట్లు సర్వే నంబర్ 402-7రు లో య 0-02 సెంట్లు సర్వే నెం 458-1రు లో య 0-30 సెంట్లు వెరసి య 1-26 సెంట్లు కొనుగోలు చేసి శ్రీ కొల్లూరు సబ్ రిజిస్టర్ వారి కార్యాలయంలో ద నెం 624/2019రుగా రిజిస్టర్ చేయించుకుని సదరు భూమిని నేను స్వాధీన పరచుకొని అనుభవించున్నాను. దీనికి సంబంధించిన లింకు డాక్యుమెంట్స్ దనెం 1148/2010రు దనెం 1155/2010రు. కలవు ది26-01-2024న వేమూరు గ్రామంలో జిరాక్స్ తీయించుకుని పెసర్లంక గ్రామంలోని మా ఇంటికి వెళ్ళుచుండగా సదరు డాక్యుమెంట్లలో ద నెం 1148/2010రు, ద నెం 1155/2010రు గల ఒరిజినల్ పోయినవి. ఆ జిరాక్స్ సెంటర్లో అడగగా అక్కడ లేవని చెప్పారు. దారి పొడవున విచారించగా తెలియరాలేదు. కావున సదరు డాక్యుమెంట్ల ద్వారా అందుగల భూములకు ఏ విధమైన విక్రయ తనఖా లావాదేవీలు జరిపిన నాకు బాధ్యత లేవుకావున తెలియపరచడమైనది.

## మండల అభివృద్ధికి కృషి చేస్తా



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎం పీ డీ వో, ఆర్. దేవసేన కుమారి చెప్పారు. నిజాం పట్నం ఎంపీడీవో గా పనిచేసిన నర్రానాగలక్ష్మి బదిలీపై కృష్ణా జిల్లా చల్లాపల్లి ఎం పీ డీ వో గా వెళ్లారు అద్దంకి మండలంలో ఎంపీడీవో గా పని చేసి బదిలీపై నిజాంపట్నం ఎంపీడీవో గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ మండలంలోని కార్యదర్శులకు, సర్పం చులకు సచివాలయ సిబ్బందికి మండల ప్రజలకు అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## గుండెపోటుతో వెల్ఫేర్, ఎడ్యుకేషన్ సెక్రటరీ శివయ్య మృతి



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అల్లపర్రు గ్రామ సచివాలయ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ సెక్రట రీ ఎం. శివయ్య (26) గురువారం గుండెపోటుతో అతని స్వగ్రామమైన రాంభొట్లపాలెంలో ఆకస్మికంగా మృతిచెందారు. జిల్లా ఎస్సీ సంక్షేమం, ఎంపవర్‌మెంట్ అధికారి రాజ దెబోరా మృతుని పార్థివ దేహానికి నివాళులర్పించి అతని కుటుంబ సభ్యులను ఓదార్చి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కారు ణ్య నియామకానికి తాను అన్ని విధా లుగా తోడ్పాటు నందిస్తామని దెబోరా అతని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆమెతోపాటు రేపల్లె అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్యనారాయణ, ఆయా సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో గా మల్లికార్జునరావు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ అభివృద్ధికారిగా జేబీవీ మల్లికార్జునరావు గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రకాశం జిల్లా కనిగిరి ఎంపీడీవో కార్యాలయం నుండి ఎన్నికల బదిలీల్లో భాగంగా భట్టిప్రోలుకు వచ్చారు. గతంలో ఇక్కడ ఎంపీడీవో గా పనిచేసిన గుమ్మా చంద్రశేఖర్ కృష్ణాజిల్లా మొవ్వ మండలానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా ఇక్కడ కు బదిలీపై వచ్చిన మల్లికార్జున రావు కు కార్యాలయ సిబ్బంది సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు,జడ్పిటిసి తిరువీదుల ఉదయ భాస్కరి బాలాజీలు ఎంపీడీవో ను కలిసి శాలువాలతో,పుష్ప గుచ్చాలతో అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు.

## దుప్పట్లు పంపిణీ చేసిన కోన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం నందు కోన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చలికి దేహం దాచుకోలేని పేద వృద్ధుల పెన్షన్ దారులకు 13వ వార్డు, 8వ వార్డు పరిధిలో దుప్పట్లు పంపిణీ చేశారు బాపట్ల శాసనసభ్యు లు కోన రఘుపతి. ఈ కార్యక్రమంలో 16వ వార్డు నాయకుడు సాంబ చెన్నకేశవులు, ఎస్సీ సెల్ నాయకుడు జోగి రాజా, దమ్మెన శీను, నర్రావుల వెంకట్రావు, చిలకల రాజ శేఖర్, పట్టణ అధ్యక్షుడు హాజరయ్య, సీనియర్ నాయకుడు ఇనగలూరి మార్యాద్రి, మున్సిపల్ కాంట్రాక్టర్ కొాట్ర కొండలు, పిల్లి శేఖర్, సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ స్టాంప్ ల తో దోపిడీ

- అందినకాడికి దోచుకుంటున్న స్టాంప్ వెండర్స్
- చోద్యం చూస్తున్న అధికారులు.




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భూముల క్రయ విక్రయాలకు,ఇరువురు వ్యక్తుల మధ్య ఒప్పందపత్రాలకు,వారి వారి అవసరాల నిమిత్తం రిజిస్ట్రేషన్ స్టాంప్స్ అవసరమౌతూ ఉండటం సహజంగా నిత్యం జరుగుతూఉంటుంది. ఇదే అదనుగా భావించిన ప్రభుత్వ అనుమతి పొందిన స్టాంప్ వెండర్స్ కొందరు అధిక ధరలకు అమ్ముతున్నారని రైతులు పలువురు ప్రజలు తెలిపారు.రూ 10ల స్టాంప్ రూ 20 లు,రూ 50 ల స్టాంపు రూ 70 లు, రూ 100 ల స్టాంపు రూ 130 లుగా అమ్మతూ, వచ్చిన వ్యక్తి అవసరాన్ని బట్టి వసూలు ఉంటుందని వారు వాపోతున్నారు.ప్రభుత్వం స్పష్టంగా చెపుతున్నప్పటికీ,అధికారుల పర్యవేక్షణ లోపంతో, స్టాంప్ వెండర్స్ వాళ్ళ ఇష్టమొచ్చినట్లు వారు అమ్ముతున్నారు.స్టాంప్స్ అన్ని చోట్ల దొరకకపోవడం, అనుమతి పొందిన స్టాంప్ వెండర్స్ దగ్గరే కొనుగోలు చేయాల్సి రావటంతో వినియోగాదారులు తప్పనిసరిగా వారు చెప్పిన ఖరిదుకే స్టాంప్స్ కొనాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు వాపోయారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి స్టాంప్ వెండర్స్ ను నియంత్రించి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం అట్టర్ ప్లాప్: సీపీఐ పార్టీ తన్నీరు సింగరకొండ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర బాపట్ల జిల్లా స్థాయిలో జరుగుతున్న క్రికెట్ షెడ్యూల్ ప్రకారం జరగట్లేదని క్రీడాకారులకు సరైన వసతి సౌకర్యం కల్పించలేదని నాణ్యమైన భోజనము క్రీడాకారులకు పెట్టడం లేదని ఆడుదాం ఆంధ్ర పేరుతో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ముఖ్యంగా డిఎస్డివో నాకు నచ్చిన వాళ్ళని ఆడిస్తానని చెప్పి దురుసుగా క్రీడాకారుల మీద ప్రవర్తించడం సమంజసం కాదని జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులకు రోజుల తరబడి ఏ విషయం తెలియజేయకుండా క్రీడాకారులను అసంతృప్తికి గురి చేస్తున్నారని తన్నీరు సింగరకొండ ఆరోపించారు. క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అధికారులు 15 మందిని క్రీడాకారులు వారు ఆ సచివాలయము ఆ గ్రామానికి సంబంధించిన వారు అవునా కాదా అని తేల్చడానికి రెండు రోజుల వరకు కాలయాపన చేస్తా ఉండడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తా ఉన్నాం, అద్దంకి క్రికెట్ టీం పర్చూరు క్రికెట్ టీం కి మధ్య అబ్జెక్షన్ వస్తే ఆ సచివాలయానికి సంబంధించిన వారు కాదని చెప్పి, వారు ఇతర జిల్లాలకు సంబంధించిన వారు మన జిల్లాలో ఆడటానికి లేదని అద్దంకి టీం వారు అంటే మేము ఏ ఊరు చెప్తే వారితో మీరు ఆడాలి వాళ్ళ ఆధార్ కార్డులు వెరిఫికేషన్ చేయము ఆడితే ఆడండి లేకపోతే వెళ్ళిపొండి అని దురుసుగా డి.ఎస్.డి.ఓ ప్రవర్తించడం దుర్మార్గమని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు జెబీ శ్రీధర్, సిపిఐ బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి దుండి కనకా రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా ఉత్తమ సర్పంచ్ ఖాదరబీబుజ్జికి ఘన సన్మానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాకలెక్టర్ చేతులమీదుగా అధికారుల సమక్షంలో జిల్లా ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న కోవిలంపాడు పంచాయితీ సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జికి ఘన సన్మానం చేశారు. గురువారం కోవిలంపాడు సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జిని పూలమాలలు శాలువాలతో సత్కరించి ఫోటోఫ్రేమ్ అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సర్పంచ్ ఖాదరబీబుజ్జి సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుజ్జి మాట్లాడుతూ ప్రజాసేవ సమాజసేవ లక్ష్యంగా స్వంతఖర్చులతో పంచాయితీలో అభివృద్ధి పనులు చేపట్టామని అదేవిధంగా తనకు జిల్లా ఉత్తమ సర్పంచ్ అవార్డు రావడానికి గ్రామపెద్దలు, పంచాయితీ ప్రజలు, సచివాలయం సిబ్బంది, అధికారుల సహకారం ఆదరాభిమానాలు అని ముందుముందు పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తానని నాకు అవార్డు రావడానికి సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మానగ్రహీత, సర్పంచ్ బుజ్జి, యంఇఓ జె.ప్రసాదరావు, షేక్ బుజ్జి బ్రదర్స్, వి.బైలు సర్పంచ్ వెంగళరావు, హ్యూమన్ రైట్స్ డాక్టర్ షేక్ గౌస్ బాషా, మాజీ ఎంపిటిసి మునగల వెంకటనారాయణరెడ్డి, పి.నారాయణరావు, గోను రాజశేఖరరెడ్డి, కురాకుల అంకయ్య, వై.నాగేశ్వరరావు, రాజారత్నం, రుసుం నాగుర్, సుభాని, ఉపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్, భూమిరెడ్డి విష్ణు, యన్.వెంకటరామయ్య, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కృష్ణాపురం గ్రామం ఎస్సీ కాలనీలో జరిగిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రామారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా దర్శి ఏఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలందరూ ఎలాంటి తగాదులకు, గొడవలకు దూరంగా ఉండి గ్రామంలో ప్రజలందరూ శాంతి సమాధానంతో కలిసిమెలిసి మెలగాలని పౌరహక్కులకు భంగంకలిగించిన శాంతి భద్రతకు యుగాంతం కలిగించిన వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఉంచి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ప్రతిఒక్కరూ హక్కులుతోపాటు బాధ్యతలు గుర్తెరిగి ఉండాలని ఆయన సూచించారు. రాష్ట్ర దళితసేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన డప్పు కళాకారులకు చర్మకారులకు పెన్షన్ మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం సిసి ప్రతాప్ రెడ్డి, రాష్ట్రదళితసేన దర్శి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి రాచపూడి మోషే, దళిత బహుజన రిసోర్ సెంటర్ కన్వీనర్ కావూరి నాగమణి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే యువతకు ఉద్యోగాలు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రం బాగుపడాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్న టిడిపితోనే సాధ్యం అని మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు అన్నారు. దర్శిలోని పార్టీ కార్యాలయంలో ఓటర్ వెరిఫికేషన్, భవిష్యత్తుకు గ్యారెంటీ, కుటుంబ సాధికార సారథులు, మన టిడిపిపై దర్శి రూరల్, పట్టణ ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమం 4,5, 6 క్లస్టర్, యూనిట్, బూతు ఇంచార్జిలకు శిక్షణ జరిగింది. ఈ ట్రైనింగ్ లో మండల పార్టీ అధ్యక్షులు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జిలు అంకయ్య, నారపుశెట్టి మధు, ట్రైనర్లు పూసల ఆంజనేయులు, మన్నేపల్లి హరికృష్ణ క్లస్టర్, యూనిట్, బూతు ఇంచార్జిలు పాల్గొన్నారు.

## పూణేలో జడ్పీటిసి మేకల జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ తన పుట్టిన రోజు వేడుకలను గురువారం పూణే నగరంలో తన కార్యాలయంలో అభిమానులు నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు సమకూర్చిన కేక్ జడ్పీటిసి కటింగ్ చేశారు. అనంతరం జడ్పీటిసికి కేక్ తినిపించి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ అభిమానులు ప్రజల ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలకు మరింత సేవలు అందించి మండలానికి జడ్పీనిధులు అధికంగా మంజూరు చేయించి మండల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని రాబోవు రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, ప్రజాప్రతినిధులు, అభిమానులు, నాయకులు ఉన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా రాయన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పల్లికోన గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాయన ప్రసాద్ ను నియమించినట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయం నుండి గురువారం ఉత్తర్వులు అందినట్లు రవికుమార్ తెలిపారు. కార్యాలయ ఉత్తరువుల ను రాయన ప్రసాద్ కు అందించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్,బాపట్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు,బాపట్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘ కార్యదర్శి ఈడే శ్రీనివాసరావు,బాపట్ల జిల్లా సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు మద్దిబోయిన తాతయ్య, బీసీ నాయకులు యరగళ్ల సాంబశివ రావు,కూరపాటి రఘురామ య్య,జొన్నాదుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ ను పలువురు అభినందించారు.

## బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్న రాజకీయ పార్టీలు

**- నరసింహారావు**



నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే రాబో వు ఎన్నికలలో నైనా నూటికి 56% ఉన్నటువంటి బీసీలకు 100 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని జాతీయ బిసి బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు తాడికొండ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన నిజాంపట్నం వచ్చిన సందర్భముగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయా రాజకీయ పార్టీలు బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారే తప్ప జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు కేటాయింపులు అన్ని రాజకీయ పార్టీలు వైఫల్యం చెందుతున్నాయన్నారు. ఎలక్షన్ల ముందు బీసీలె మాకు ఇన్నుముక, బ్యాక్ బోన్, అని బీసీలు లేనిదే మా పార్టీ లేదని గొప్పలు చెప్పుకున్నారన్నారు. ఇకనైనా రాబోవు ఎన్నికలలో ఎ పార్టీ అయితే 100 సీట్లు బీసీలకు కేటాయిస్తాయే ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని లేదంటే స్వతంత్ర అభ్యర్థులను నిలబెట్టి బీసీ ల సత్తా ఏంటో తెలియజేస్తామన్నారు.

## వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలో వైసీపి నాయకులు సన్నపురెడ్డి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో 35 కుటుంబా లు టీడీపి వీడి వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ సమక్షంలో వైసీపిలో చేరారు. అలాగే దిరిశవంచ గ్రామ పంచాయతీలోని కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన 18 కుటుంబాలు టీడీపి వీడి వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఇంచార్జి దద్దాల నారాయణ పార్టీ కండువాలు కప్పి వైసీపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేసి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని చెప్పారు. పార్టీలో చేరిన వారు ఇండ్ల శ్రీకాంత్, పల్లావుల లక్ష్మీరెడ్డి, బండి సందీప్, చందా వెంకటేష్, షేక్ అస్స లామ్, షేక్ సందాని, కుమ్మరు కుంట్ల విజయ్, షేక్ ఖలీల్, ప్రసాద్, భార్గవ్, కళ్యాణ్ రాజేష్, నారాయణ, రమణ, రంగస్వామి, చరణ్, వెంకటేశ్వర్లు, మహేష్, మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. దిరిశ వంచ గ్రామానికి చెం దిన కోలా



కొండయ్య ,సుధాకర్ ,రవి బాబు, మహేష్ ,ప్రభుదాసు ,మనోజ్ ,పెద్ద సామియేలు ,మార్క్ తదితర కుటుంబాలు వారు ఉన్నారు .ఈ కార్యక్రమంలో పీడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి ,జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎంపిపి దంతులూరి ప్రకాశం, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యరావు, వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం, మూలే గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, దాదిరెడ్డి మాలకొండా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం

**-మానవత్వం చాటుకున్న సిఐ రామకృష్ణ.**

కొల్లూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఇంట్లో నుంచి గ్యాస్ లీకై పొగలు రావడంతో గ్రామస్తులు కేకలు వేయటంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.కొల్లూరు మండలం సుగ్గన లంక గ్రామంలో ప్రమాదవశాత్తు గ్యాస్ బండ లీకై పూరీలు దగ్ధమైన సంఘటన గురువారం చోటుచేసుకుంది.ఇల్లు మొత్తం కాలిపోవడంతో దాచుకున్న డబ్బులు వస్తువులు మొత్తం పూర్తిగా కాలిపోయాయని బాధితులు తెలిపారు.విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి వేమూరు సీఐ పసుపులేటి రామకృష్ణ సిబ్బందితో వచ్చి మంటలను వ్యాపించకుండా అదుపు చేపించారు.ఈ సందర్భంగాఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన వృద్ధ దంపతు లకు రూ 5వేలు ఆర్థిక సహాయం,నిత్యవసర వస్తువులు ఇచ్చి సీఐ రామకృష్ణ మానవత్వం చాటుకున్నారు.వృద్ధురాలు మాట్లాడుతూ నీళ్లు కాసుకోవటానికి స్టవ్ వెలిగించాడని.ఇంట్లో గ్యాస్



లీక్ అయిమంటలు వ్యాపించాయన్నారు.విషయం తెలియక,ఇంట్లోనే ముసలాయన ఉండటంతో,ఇరుగు పొరుగు వారు ఇంట్లో పొగలు వస్తున్నాయని కేకలు వేయడంతో బయటకు పరిగెత్తాడు.అతను బయటకు రాగానే గ్యాస్ సిలిండర్ పేలి చుట్టుపక్కల గడ్డివాములపై పడటంతో, గ్రామస్తులు వచ్చి మంటలను ఆర్పి వేయటం జరిగిందన్నారు.ఈ సంఘటనలో మంట చుట్టుపక్కల వ్యాపించకపోవడంతో చుట్టుపక్కల వారు ఊపిరి పీల్చుకున్నారు.

## ఏపిటిఎఫ్ ధర్నాలో మండల నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాలో పలువురు మండల ఏపిటీఫ్ నాయకులు జిల్లాకార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ అధ్వర్యంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈసందర్భంగా అప్రెంటిస్ విధానఆలోచన విరమించు కోవాలని, మునిసిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ వెంటనే ప్రకటించాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు జరపాలని ధర్నాలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు తోట శ్రీనివాసులు, నాయకులు డిసుబ్బరాయుడు, కె.చెన్నయ్య, జీ.రామకృష్ణ, చంద్రశేఖర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వ సభ్య సమావేశం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం శుక్రవారం జరుగుతుందని యంపిడిఓ శంకర రావు తెలిపారు. యంపిపి సుంకర సునీత అధ్యక్షతన సమావేశం మండల కార్యాలయంలో జరుగుతుంది అని తెలిపారు. అధికారులు, యంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరు కావాలని కోరారు. అధికారులు సమావేశంకు వచ్చేటప్పుడు తమ శాఖలకు సంబందించిన పురోగతి, పూర్తి వివరాలతో హాజరు కావాలని యంపిడిఓ కోరారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



దర్శి, మేజర్‌న్యూస్: మున్సిపల్ ఉపాధ్యాయులు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఎ.పి.టి.ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వాకా జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ సర్వీస్ రూల్స్వెంటనే అమలు చేయాలని, పి.ఆర్.సి ప్రకటించాలని, సి.పి.ఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ మంజుల మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులు బదిలీలు, ప్రమోషన్‌లు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయు లు పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం డిఆర్వో శ్రీలతకు వినతిపత్రంను అందచేశారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు సంతృప్తికరంగా నెరవేర్చాను

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు పూర్తిస్థాయిలో నెరవేర్చ గలిగానని ఎంపీడీవో పి.సుజాత తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుజాత దంపతులను ఘనంగా శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి సుజాత మాట్లాడుతూ తాను ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టి 5 సంవత్సరాల 10 నెలలు కొత్తపట్నం మండలంలో నిర్వహించానని నాకు స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ అంజిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందాయి కాబట్టే ఎలాంటి సమస్యలు లేకుండా పనిచేయ గలిగాను అన్నారు. ప్రజ ప్రతినిధులు, అందరిసహకరంతో ఎలాంటి వత్తిడికి గురికాకుండా, ఉద్యోగం చేయగలిగాను, ఐదు సంవత్సరాల కాలంలో నా ఉద్యోగ నిర్వహణలో సహ



య సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవా దాలు తెలియజేసుకుంటున్నాను. మండలంలో ఎంపీడీవోగా మొదటసారి బాధ్యతలు చేపట్టి సంతృప్తికరం గా ఉద్యోగం చేయగలిగానని తృప్తి నాకు మిగిల్చినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమ ంలో ఈఓఆర్డి బాల చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో సామాగ్రి దగ్ధం

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఇస్లాంపేట్‌లో విద్యుత్ ఘాతం కారణంగా ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఆ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. మంటలు పొగలు వ్యాప్తి చెందుతూ ఉండడంతో స్థానిక ప్రజలు గుర్తించి అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు మంటలను అదుపు చేశారు. కానీ అప్పటికే ఇంట్లో ఉన్న విలువైన సామాగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు లక్ష రూపా



యల వరకు ఆస్తి నష్టం జరిగినట్టుగా గృహ యజ మాని జానీ బాషా వెల్లడించారు. ఈ సంఘటనకు సంబం ధించి అగ్నిమాపక సిబ్బంది కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బిసిలకు ఒంగోలు పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలి - మిరియం

ఒంగోలు, మేజర్‌న్యూస్: అన్ని రాజకీయ పార్టీలు ఒంగోలు పార్లమెంటు స్థానాన్ని బీసీలకు కేటాయించాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గిద్దలూరు కనిగిరి కందుకూరు చీరాల అసెంబ్లీ స్థానాలను బీసీలకు కేటాయించాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు నూటికి 50 శాతంగా ఉన్నటువంటి బీసీ కులాల వారికి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒక సీటు కేటాయించి దుర్మార్గంగా అన్ని రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్న తీరు దారుణమని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు వాస్తవంగా 6 అసెంబ్లీ సీట్లు కేటాయించవలసి ఉన్న బీసీలకు ఒక సీటు ఇవ్వటం ఏమిటని ప్రశ్నించారు. ఏ రాజకీయ పార్టీ అయినా అధికారంలోకి రావాలంటే బీసీలు కీలకంగా బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు తర్వాత కూడా బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా వాడుకుంటూ ద్రోహం చేస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. నిజంగా బీసీల పట్ల ప్రేమ ఉంటే బీసీల జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ సీట్లు కేటాయించాలని ఒంగోలు పార్లమెంటు స్థానాన్ని బీసీలకే కేటాయించాలని లేనిపక్షంలో బీసీలు స్వతంత్రంగా నూతన రాజకీయ పార్టీల వైపు పయనించవలసి వస్తుందని తెలిపారు. నూతనంగా ఏర్పడుతున్నటువంటి పార్టీలు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయిస్తామని ప్రకటిస్తున్న సందర్భంలో మిగతా రాజకీయ పార్టీలు పునర్ ఆలోచన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## బీజేపీ ఓటమితోనే దేశం సురక్షం: సీపీఐ జిల్లా కార్యదర్శి



దర్శి, మేజర్‌న్యూస్: భారతదేశంను కాపాడుకోవాలంటే బీజేపీని కేంద్రంలో ఓడించడమే ఏకైక మార్గమని జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. స్థానిక గుజ్జుల సరళ దేవి భవన్ సిపిఐ కార్యాలయంలో గురువారం దర్శి నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం సుంకర అంజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం అమలు కావటం లేదని కేవలం మోడీ ఎజెండా మాత్రమే అమలు జరుగుతుందని ఆయన అన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి మోడీ గెలిస్తే ఇక ఎన్నికలను పూర్తిగా రద్దు చేసేటువంటి దిశగా మోడీ అడుగులు వేస్తున్నాడని దీని ప్రజలు గమనించాలని ఆయన తెలిపారు. ఈ దేశాన్ని కాపాడుకోవాలంటే మోడీని కేంద్ర ప్రభుత్వం నుంచి ఓడించడమే ఏకైక మార్గమని అందుకోసం ఇండియా కూటమిని బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం మద్యం వ్యాపారంతోనే నడుస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రస్తుత రాష్ట్రం అప్పు 10 లక్షలకోట్లు కు చేరిందని ఈ అప్పు ఎందుకోసం చేశారు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలందరూ 2024 ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకొని పాలకులను మార్చాలని కోరారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి తాడపకుల రమేష్ బాబు మాట్లాడుతూ విశాఖ ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు మద్దతు తెలపడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రత్యేక హోదాపై కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. రాష్ట్రంలోని మూడు రాజకీయ ప్రధాన పార్టీలు బిజెపికి వంత పలుకుతున్నాయని దీన్ని ఏపీ ప్రజలు గమనించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కే హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, బాలయ్య, రామయ్య, ఎఐటియుసి నాయకులు సింగరకొండ శ్రీను, ఇత్తడి ప్రభాకర్, జీవి సుబ్బయ్య, సిహెచ్ అరుణ, మహాలక్ష్మి, సుబ్బారెడ్డి, సిపిఐ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మీరే భవిష్యత్తు.. బాగా చదువుకోండి

## - శ్రీగాయత్రి విద్యార్థినీలతో నారా భువనేశ్వరి





కందుకూరు, మేజర్‌న్యూస్: నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొనేందుకు కందుకూరు నుంచి గుడ్లూరుకు బయలుదేరిన నారా భువనేశ్వరికి ప్రజలు, మహిళలునీరా జనం పట్టారు. ఆలా వారి కళ్యాణ మండపంలో బసచేసిన ఆమెను ఒంగోలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు దివి శివరాం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో భాగంగా బయలుదేరిన ఆమె మార్గమద్యలో శ్రీగాయత్రి కళాశాల వద్ద విద్యార్థినీలు ఉండటాన్ని చూసి వారితో కలిసి మాట్లాడారు. భువనేశ్వరిని చూసిన విద్యార్థినీలు కేరింతలు కొడుతూ ఆమెకు ఘన స్వాగతం పలికారు. భువనేశ్వరీతో సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా భువనేశ్వరీ విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తు మీరే అని అందుకు మేము అండగా ఉంటామని తెలిపారు. బాగా చదువుకొని మీపై నమ్మకం పెట్టుకున్న తల్లిదండ్రుల కలలు తీర్చి రాష్ట్ర అభివృద్దిలో భాగస్వామ్యం కావాలన్నారు.

# కాపుల ద్రోహి జగన్ రెడ్డి

## - ముత్తుముల సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన కాపు సోదరులు

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సంగా వీధిలో స్థానిక టీడీపీ నాయకులు గుడిమెట్ట శ్రీనివాసులు ఆధ్వర్యంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో సంగా వీధికి చెందిన కాపు కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా



అశోక్ రెడ్డి, టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నాడు తెలుగుదేశం హయాంలో కాపు సోదరులకు కల్పించిన 5శాతం శాతం రిజర్వేషన్లు రద్దు చేసిన కాపు ద్రోహి జగన్ రెడ్డి అని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జనసేనల ఉమ్మడి అభ్యర్థి అయిన నా గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీని తెలుగుదేశం పార్టీలో చేరిన సంకుల చిన్న మస్తాన్ రావు, కొండా వెంకటేశ్వర్లు, డౌలూరి వెంకటేశ్వర్లు, డౌలూరి శ్రీనివాసులు, మేడిగారి ప్రసాద్, సంకుల శ్రీనివాసులు, వార్డు మెంబర్ కంటా రంగలక్ష్మి, రిటైర్డ్ ఎస్సై కొండయ్య, డౌలూరి భరత్ కుమార్, కటారీ ప్రసాద్, యగటీల ప్రసాద్, యగటిల రంగా, యగటీల రంగస్వామి, యగటీల రఘు, షేగల వెంకట సుబ్బయ్య, మాదాసు నాగేంద్ర, డౌలూరి రఘు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోట శ్రీను ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి మల్లిఖార్జున, పట్టణ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి మాధవ, రాష్ట్ర కాపు జేఏసీ పొలిటికల్ కన్వీనర్ దుత్తా బాల ఈశ్వరయ్య, పార్లమెంట్ నాయకులు కేతం శ్రీనివాసులు, సయ్యద్ అనీష్ అహమ్మద్, ఎన్టీఆర్ గౌస్, రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షులు గోనా చెన్నకేశవులు, మండల రైతు అధ్యక్షులు తోట శ్రీను, జనసేన మండల అధ్యక్షులు తాటిశెట్టి ప్రసాద్, పార్లమెంట్ కార్యదర్శి లంకా నరసింహా రావు, స్థానిక టీడీపీ నాయకులు తోట రంగనాయకులు, డౌలూరి వాసు, తాటిశెట్టి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## సిఐ దేవ ప్రభాకర్ గుంటూరు లాలాపేట్‌కు బదిలీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న దేవ ప్రభాకర్ గుంటూరు లాలాపేట బదిలీ ఫ్రెండ్లీ పోలీస్ నినాదానికి నిలువెత్తు నిజ స్వరూపంగా నిలిచిన వ్యక్తి అని గిద్దలూరు ప్రజల మన్నలలను అందుకున్నా రన్నారు. గిద్దలూరులో విధులు నిర్వహిస్తు న్నప్పుడు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు ఎస్పీ చేతుల మీద అందుకున్నారు. అక్కడ కూడా ఇలాంటి అవార్డులు ఎన్నో అందు కోవాలని కోరుకుంటూ గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

## మెగాస్టార్ చిరంజీవికి శుభలేఖ అందజేసిన కదిరి బాలకృష్ణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సినీ నటుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత, మెగాస్టార్ చిరంజీవిని కనిగిరి మాజీశాసనసభ్యులు కదిరిబాబురావు సోదరుడు కదిరి బాలకృష్ణ కలిసి తన కుమారుడు వివాహ ఆహ్వానపత్రిక అందజేశారు బుధవారం రాత్రి హైదరాబాద్ జూబ్లీహిల్స్ చిరంజీవి దంపతులను వారినివాసంలో కదిరి బాలకృష్ణ దంపతులు కలిసి ముందుగా ఇటీవల పద్మవిభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపి అనంతరం ఫిబ్రవరి18వ తేదీన హైదరాబాద్ హైటెక్స్ నందు తమకుమారుడు ఈష్యాన్ దర్శినిల వివాహ కార్యక్రమానికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించాలని చిరంజీవి, సురేఖ దంపతులను కదిరి బాలకృష్ణ, జయశ్రీ దంపతులు కోరారు.

## సాటిలైట్ డిజైనింగ్, లాంచింగ్ సిస్టంపై అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపములో రైజ్ కృష్ణ సాయి గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్ నందు సాటిలైట్ డిజైనింగ్, లాంచింగ్ సిస్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు కళాశాల కరెస్పాండెంట్



శిద్దా హనుమంత రావు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా సుబ్బారెడ్డి (రిటైర్డ్ సైంటిస్ట్, ఫార్మర్ అస్సోసియేట్ డైరెక్టర్, ఎస్‌డిఎస్‌సి, షార్, శ్రీహరికోట) నుండి విచ్చేసి బి.టెక్ ఇసిఇ, ట్రిపుల్ ఇ మెకానికల్ తృతీయ సంవత్సరము విద్యార్థులకు శాటిలైట్ డిజైన్ ప్రాముఖ్యతను, డ్రోన్ కమ్యూనికేషన్, విద్యుత్ లైన్స్ పర్యవేక్షణ జిపియస్ వాతావరణ సూచన, నావిగేషన్, సాటిలైట్ ఫోన్ సైనిక ఉపగ్రహము, ఉపగ్రహ ఇంటర్నెట్ లాంటి పలు అంశాలపై స్పష్టంగా వివరించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను పవేరిపోయింట్ ప్రెసెంటేషన్‌తో వివరించారు. అని కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైజ్ కృష్ణ సాయి గాంధీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధి వైకాపా ప్రభుత్వ లక్ష్యం



దొనకొండ, మేజర్‌న్యూస్: మహిళలకు వైకాపా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని వారు కష్టపడకుండా అభివృద్ధి చెందాలనదే వైకాపా ప్రభుత్వం లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. స్థానిక సచివాలయం-1 పరిధిలోని మైదానంలో గురువారం జరిగిన ఆసరా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆనందాశ్రమంలో వెలసి ఉన్న శ్రీ గోవిందమాంబ సమేతవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి సభ వేదిక వద్దకు ర్యాలీగా తరలి వెళ్లారు. డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం కింద విడుదలైన నాల్గవ విడత చెక్కులను పంపిణీ చేశారు. దర్శి నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టి ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు బూచేపల్లి కుటుంబాన్ని ఎంతో ఆదరిస్తున్నారని అలాగే బూచేపల్లి కుటుంబం కూడా నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు సహకరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం.సువర్ణ, ఎంపీడీవో వసంతరావు నాయక్, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఎంపీపీ బోరిగొర్ల ఉషా, మురళి, మాజీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, దొనకొండ సర్పంచ్ గ్రేస్ రత్నకుమారి, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితర నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొప్పరాజు లక్ష్మీ నారాయణ కుమార్తె వివాహ రీసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన నియోజకవర్గ టీడీపీ బాధ్యులు, మాజీ ఎమ్మెల్యే డా.ఉగ్ర నరసింహారెడ్డి ఆశీర్వదించారు.



ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, తెలుగుదేశం సీనియర్ నాయకులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి రెడ్డి, సొలోమోను రాజు, మౌలాలి, వెంకటేశ్వర్లు, మోటార్ డి.వెంకటసుబ్బారెడ్డి, మండలంలో తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తి సి.ఐ.గా దుర్గాప్రసాదు బాధ్యతలు స్వీకరణ



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి సి.ఐ.గా ఓ.దుర్గా ప్రసాదు గురువారం బాధ్యతలు స్వీకరించారు. చీమకుర్తి పోలీస్ స్టేషన్ నూతనంగా అప్‌గ్రేడ్ అయిన తర్వాత, మొదటి సి.ఐ.గా దుర్గా ప్రసాదు విధులల్లో చేరటం జరిగింది. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మలిక గార్గ్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.



# శ్రీహర్షిణిలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**సందడి చేసిన బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు**







ఒంగోలు, మేజన్యూస్: శ్రీహర్షిణి జూనియర్ కళాశాల ఏడుగుండ్లపాడులో గురువారం నాడు వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిదిగా ప్రముఖ సినీ హీరో బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు విచ్చేసినారు. విద్యార్థినీ విద్యార్థులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ 2003వ సంవత్సరంలో 100 మందితో ప్రారంభమైన శ్రీహర్షిణి విద్యాసం ఈరోజున 10,000 మంది విద్యార్థినీ, విద్యార్థులతో నడుపబడుచున్నది. దీనికి కారణమైన మా పూర్వ విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలియచేశారు. ఇంటర్మీడియట్ బాలుర క్యాంపస్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే 1000మంది విద్యార్థులు చేరినందుకు తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. హీరో



సంపూర్నేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. కష్టపడితే ఉన్నత శిఖరాలకు ఎవరైనా చేరుకోవచ్చునని తెలియచేశారు. దానికి ఉదాహరణ నాకు సినిమా ఇండస్ట్రీలో ఎటువంటి సపోర్టు లేకపోయినా ఇష్టంతో కష్టపడి పనిచేయడం వలన ఈరోజున మీ అందరి అభిమానాన్ని చూరగొని బర్నింగ్ స్టార్‌గా ఉన్నానని తెలియచేసారు. తదుపరి విద్యార్తులతో కలసి తను నటించిన సినిమాలోని పాటలకు డ్యాన్సులువేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు. తదుపరి పరీక్షలలో ఉత్తమ ప్రతిభకనపరచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. గత సంవత్సరం 991 మార్కులతో స్టేట్ మొదటి స్థానం సాధించిన విద్యార్థిని బహుమతి ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ కరణం నారాయణ, దివి రమేష్, ఎ.ఓ శేఖర్ బాబు, జి.యం. శివరాం, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.ఆంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్ వీరేశలింగం, ఎ.ఓ ర్యాంకర్ శ్రీనివాస రావు, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 3న మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 3వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 9 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 11 గంటలకు ఒంగోలులో కొత్తపట్నం రోడ్డులోని ముస్లీం బరియల్ గ్రౌండ్స్‌లో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తారు. 12.30కి ఒంగోలు మండలం కరవది గ్రామంలో సహకార సంఘ ప్రెసిండెంట్ వాకా కృష్ణారెడ్డి తల్లి పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొంటారు. 4 గంటలకు నగరంలో జరుగు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## హోంగార్డు సేవలు అభినందనీయం: ఎస్పీ

**పదవీ విరమణ పొందిన హోంగార్డులకు ఘన సన్మానం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : హోంగార్డు సేవలు అభినందనీయం అని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ అన్నారు. సుధీర్ఘ కాలం హోంగార్డుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన వారిని ఘనం సన్మానించారు. జిల్లా పోలీస్ శాఖ నందు పలు సబ్ డివిజన్ పరిధిలో హెూంగార్డ్‌గా 33సంవత్సరాలు విధులు నిర్వర్తించిన దేవరపల్లి బాబురావు 40 సంవత్సరాలు విధులు నిర్వర్తించిన అహ్మద్ భాష జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు అభినందనలు పొందుతూ రిటైర్డ్ అయ్యారు. హెూంగార్డ్‌లను జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో డ్యూటీలు చేశారని, సుదీర్ఘకాలం పాటు కేటాయించిన అన్ని విధులు చక్కగా నిర్వర్తించడం అభినందనీయమన్నారు. వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. భవిష్యత్లో ఎటువంటి సహకారం అవసరమైనా పోలీసుశాఖ తప్పకుండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెూం గార్డ్ ఆర్ఐ సీతారామిరెడ్డి, ఏఆర్ఎస్ఐ రమణయ్య, ఒంగోలు ఇన్స్ట్రక్టర్ ఏఆర్‌హెచ్‌సీ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

**నగర అభివృద్ధిని గాలికొదిలేసి మున్సిపల్ యంత్రాంగం**

**అన్నవరప్పాడులో పర్యటించిన జనచైతన్య యాత్ర బృందం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసిపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి, నగర అభివృద్ధిని మున్సిపల్ యంత్రాంగం గాలికొదిలేసిందని జనసేన నాయకులు మండిపడ్డారు. గురువారం 15వ డివిజన్ అధ్యక్షులు మర్రిపూడి ఉదయ్, ఉపాధ్యక్షులు ఉంగరాల సాయి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 78వ రోజు ఒంగోలులోని 15వ డివిజన్ అన్నవరప్పాడులో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ మీ ప్రాంతంలో ఇప్పటిదాకా తిరిగి చాలా సమస్యలు గుర్తించామని వాటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకొని పోయి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా



జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, మహమ్మద్ యూనిస్, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు షేక్ సుభాని, ఉంగరాల వాసు, తన్నీరు ఉష, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, జనసేన నాయకులు వినుకొండ అనిల్, తోట రవి నాయుడు, అవినాష్ నాయుడు, శనగల కిరణ్, ఈదుపల్లి నాగరాజు, వీర మహిళ పల్ల అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## టికెట్ మనదే .. గెలిచేది మనమే:వేగేశన

**అడుగడుగునా బ్రహ్మరధం పట్టిన ఎం.వి.రాజుపాలెం ప్రజలు**



కర్లపాలెం, మేజర్‌న్యూస్: టికెట్ మనదే గెలిచేది మనమేనని తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం ఎం.వి రాజు పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు.అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షలు పవన్‌కళ్యాణ్ కలసి బాపట్ల నియోజకవర్గంలో జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా బీఫారం నాకు ఇవ్వబోతున్నారు. బాపట్ల నియోజకవర్గంలో ఈసారి జనసేన, టిడిపి సంకీర్ణ ద్వారా గెలవబోతున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ ఏపూరి భూపతి రావు, టిడిపి నాయకులు నక్కల వెంకటస్వామి, వసంత రెడ్డి, బాజీ బైరాగి శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ,జనసేన నాయకులు గొట్టిపాటి శ్రీకృష్ణ, చిలకల సురేంద్ర, బెజ్జం వెంకటేశ్వర్లు, కుమ్మరికుంట దాస్ ,కట్టా సుజాత తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి : డాక్టర్ వంశీకృష్ణ

**ఉద్యోగ వివరణలో వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం**





కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఉద్యోగుల పదవీ విరమణ సహజమని అయితే ఉపాధ్యాయునిగా ఉన్నప్పుడు విద్యార్థులకు చేసిన సేవలు మరువ లేనివని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ చాపల వంశీకృష్ణ అన్నారు. మంగళవారం కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చట్టి వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని ఎం. శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చేపల వంశీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుని సేవలు మరువలేనివని విద్యార్థులను ఎంతో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుని పాత్ర గొప్పదన్నారు. ఉపాధ్యాయుల కుటుంబాల ఆరోగ్య సంరక్షణలో శ్రీరాం హాస్పిటల్ ఎల్లప్పుడు సుముఖంగా ఉంటుందన్నారు. 37 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘకాలం పనిచేసి అనేక విద్యా సేవలు అందించిన చట్టి వెంకటేశ్వర్లు భార్య మాజీ ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి కుటుంబాన్ని ఎంతో ఘనంగా కొనియాడారు. గుల్లపల్లి, వల్లూరు, అద్దంకి, పెట్లూరు, కొత్తపట్నం జడ్.పి.హెచ్.ఎస్‌లలో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పని చేశారు. అతనితో పాటు వివిధ పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో హాజరై అతని సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అతని భార్య అరుణ కుమారి మాట్లాడుతూ విద్యా, ఆర్థిక పరంగా, విద్యార్థులు, పాఠశాల అభివృద్ధికి మా కుటుంబం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం వారి కుటుంబాన్ని సతీసమేతంగా పలురూ ఉపాధ్యాయులు ముఖ్య అతిధులు ఎంతో ఘనంగా శాలువాలతో సన్మానించి సత్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని ఎం శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్ల గలిగి నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి వై వెంకట్రావు ఏపీటీఎఫ్ నాయకులు సుబ్బారావు అల్లూరు, గవండ్లపాలెం హెచ్‌ఎం సుబ్బారావు, శ్రీనివాసరావు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ హరిబాబు ,శరత్చంద్ర, తిరుపతయ్య, జిలాని, తెలుగు ఉపాధ్యాయురాలు ఆధ్వర్యంలో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చట్టి వెంకటేశ్వర్లు తో పనిచేసిన పాఠశాలల ఉపాధ్యాయులు బంధువులు స్నేహితులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## దద్దాలను కలిసిన నూతన సీఐ వెంకటేశ్వర రావు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణను కనిగిరి సీఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డి.వెంకటేశ్వరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ శాలువాతో సిఐను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతి రెడ్డి, జడ్పిటిసిల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మడతల కస్తూరి రెడ్డి, మాజీ ఎంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, వైసీపీ నాయకులు మూలే గోపాల్ రెడ్డి, కటికల వెంకటరత్నం, గొబ్బిళ్ళ శ్రీను, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీజీ వెంకటేష్‌ను కలసిన బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కర్నూల్ మౌర్య హొటల్ నందు మాజీ ఎంపీ టీజీ వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి గిద్దలూరు పట్టణ సమస్యలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్, నియోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయప్రసాద్ పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌తో మధ్యతరగతి ప్రజలకు, రైతులకు మేలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పేద ప్రజలకు మధ్య తరగతి ప్రజలకు రైతులకు మేలు జరిగే విధంగా ఉందని దేశంలో సొంత ఇల్లు ప్రతి ఒక్కరికి ఉండాలని ఉద్దేశంతో రాబోవు ఐదు సంవత్సరాలకు రెండు కోట్ల మంది ప్రజానీకానికి గృహాలు కట్టించే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను కేటాయించడం పేదల రైతుల పక్షపాతిగా నరేంద్ర మోడీ ప్రభుత్వం నిలుస్తుందని మార్కాపురం బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు తెలియజేశారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు కందుకూరు డివిజన్ స్థాయిలో 7 మండలాలకు సంబంధించి ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర) నందు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కోర్స్ డైరెక్టర్స్ ఎం.వి.వి ప్రసాద్ రావు,కే.సుబ్బారెడ్డి గురువారం తెలిపారు. 2 తేదీ గణిత శాస్త్రం, 3- భౌతికశాస్త్రం, 5-జీవశాస్త్రం ఆయా తేదీల్లో సంబంధించిన ఉపాధ్యాయులు తప్పకుండా హాజరు కావాల్సిందిగా వారు కోరారు.

## నూతన ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన నాగమణి



కొండపి, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన ఎంపీడీఓల బదిలీలలో కొండపి నూతన ఎంపీడీఓగా పి.నాగమణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె స్థానంలో గతంలో పనిచేసిన ఎంపీడీఓ రమణమూర్తి గుంటూరు జిల్లాకి బదిలీ అయ్యారు. 2012లో ఎంపీడీఓగా ఎంపికయిన నాగమణి, ప్రకాశం జిల్లా పామూరులో పనిచేశారు. అనంతరం ఆమె నెల్లూరు జిల్లాకి బదిలీ అయ్యారు. ప్రస్తుతం మర్రిపాడు మండలంలో పనిచేస్తూ, అక్కడి నుంచి కొండపికి బదిలీపై వచ్చారు. విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహించవద్దు అని సూచించారు.

# బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎపిఇఆర్‌సి రెగ్యులేషన్ నెం.4/2005 ప్రకారం ప్రతి సంవత్సరం ప్రభుత్వ యాజమాన్యంలోని డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ కలిగిన పంపిణీ సంస్థలు వచ్చే ఆర్థిక సంవత్సరానికి అవసరమైన వార్షిక ఆదాయ అవసరాలు, టారిఫ్ ఎపిఇఆర్‌సికి ప్రతి సంవత్సరం సమర్పించవల్సి వస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎఆర్‌ఆర్, టారిఫ్ ప్రతి పాదనలు ఎపిసిపిడిసిఎల్ ప్రకాశం, కృష్ణా, సిఆర్‌డిఎ, గుంటూరు జిల్లాలకు సంబంధించిన ఎఆర్‌ఆర్, టారిఫ్ ప్రతిపాదనలు, సిజియం/ఆర్‌ఎసి వారు గత నవంబర్30, 2023 ఎపిఇఆర్‌సికి సమర్పించారన్నారు. ప్రతిపాదనలకు సంబంధించి ఎపిఇఆర్‌సి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ చేయదలచి వాటిని డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎపిఇఆర్‌సి.జివోవి.ఇన్ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు గత డిసెంబర్10, 2023న పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు. తదుపరి ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రజల నుండి వినతులు స్వీకరించడం మొదలు పెట్టారన్నారు. జనవరి 29, 30, 31, ఈనెల 1న విశాఖ పట్టణం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. రాష్ట్రాల్లోని అన్ని విద్యుత్ ఎస్‌ఇ, ఇఇ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఇఆర్‌సి మెంబర్ టి.రామ సింగ్, ఎపిఇఆర్‌సి ఫైనాన్స్ మెంబర్ పి.వెంకట రామరెడ్డి, ఎపిసిపిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్ సియండి కె.సంతోష్ రావు, ఇపిడిసిఎల్ సియండి ఐ.పృధ్వీ, ట్రాన్స్‌కో జెయండి, జెన్‌కో యండిలు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్, సీడాప్ ల సంయుక్త కళాశాల ఏర్పాటు

బాపట్ల, మేజర్‌న్యూస్:రాష్ట్రములోని నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యాలను అభివృద్ధి చేసి మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సీడాప్ ల సంయుక్త అధ్వర్యంలో స్కిల్ కళాశాల ఏర్పాటు చేయటం జరిగింధి, స్కిల్ కాలేజీ, సాల్వేషన్ ఆర్మీ ఐ.టి.ఐ కళాశాల ప్రాంగణం, కరెంట్ ఆఫీసు ఎదురు, చీరాల రోడ్డు, బాపట్ల నంధు అక్వాటిక్ యానిమల్ హెల్త్ ల్యాబ్ సూపర్వైజర్ మరియు అక్వాకల్చర్ టెక్నికల్ సూపర్వైజర్ కోర్సులకు అప్లికేషను లు ఫిబ్రవరి-8 వ తేది వరకు స్వీకరించబడతాయని తెలియజేశారు. నిరుద్యోగ యువతకు చక్కని అవకాశం అని మూడు నెలల ఉచిత శిక్షణా కార్యక్రమం ఇచ్చి ప్రభుత్వ సర్టిఫికేట్ తో పాటు ప్రముఖ పరిశ్రమల నంధు ఉపాధి కల్పించడం జరుగుతుంది. శిక్షణా కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, ఉచిత భోజన సదుపాయాలు కల్పించబడతాయి అని తెలియజేశారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా నంధు బయాలజీ, ఫిషరీస్ లేదా అక్వా కల్చర్ సబ్జెక్టు కలిగిన యువతి ,యువకులు అర్హులు. ఇతర వివరాలకు బుల్లయ్య 9346280289 నంబర్ ను సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

## వేమూరు ఎంపీడీవో గా శేషగిరిరావు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్ : వేమూరు ఎంపీడీవో గా జీవీఎస్ శేషగిరిరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న బిట్రా శ్రీనివాసరావు గత సంవత్సరం అక్టోబర్ నెలలో విఆర్ఎస్ ద్వారా పదవి విరమణ పొందారు.అప్పటి నుండి కార్యాలయ సూపర్నెంట్ గా పనిచేస్తున్న అనురాధ ఇన్చార్జ్ ఎంపీడీవో గా కొనసాగుతున్నారు.ప్రభుత్వం ఎన్నికల దృష్ట్యా ఎంపీడీవో ల బదిలీలతో పాటు,ఖాళీలను భర్తీ చేస్తున్న ప్రక్రియలో భాగంగా కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలంలో పనిచేస్తున్న జీవీఎస్ శేషగిరిరావును వేమూరు కు బదిలీ చేశారు.ఆయన ఇన్చార్జి ఎంపీడీవో నుండి పూర్తి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో అనురాధ,ఈ ఓ పి ఆర్ డి శేఖర్ కార్యాలయ సిబ్బంది పంచాయతీల కార్యదర్శులు సచివాలయాల కార్యదర్శులు ఆయనకు బొకే శా లువాలతో సత్కరించి సాదర స్వాగతం పలికారు.

## పివిపాలెం నూతన ఎంపీడీవో గా.ఎం.వి.రమణమూర్తి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం నూతన ఎంపీడీవో గా ఎం.వి. రమణమూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ గతంలో కొండేటి మండలం ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ పిట్టలవాని పాలెం మండల ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని అన్నారు. మండలం లోని సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకు పలువురు అభినందనలు తెలియజేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో భవనం మారుతి శేషమాంబ బదిలీపై కృష్ణా జిల్లా ఘంటసాలకు వెళ్లారు.

## దుప్పట్లు పంపిణీ చేసిన కోన రమాదేవి

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్:బాపట్ల మండలం మర్రిపూడి, ఈతేరు గ్రామాలలో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెన్షన్ దారులకు అందరికీ ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కోన రఘుపతి సతీమణి కోన రమాదేవి. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, జే సి ఎస్ కన్వీనర్ వడ్డేముక్కల డేవిడ్, ఎంపీపీ చిన్న పోతుల హరి రెండు గ్రామాల సర్పంచులు ప్రజలు పెన్షన్ దారులు వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాంబాబుకు ఆర్థిక సహాయం చేసిన అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక కస్తూరి వారి పేటకు చెందిన పాగోలు రాంబాబు అనారోగ్యంతో బాధపడుతు న్నాడు. ఈ విషయాన్ని టిడిపి నాయకులు ఎమ్మెల్యే అనగానికి తెలియపరచగా ఆయన సొంత నిధుల నుండి హాస్పటల్ ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయలు టిడిపి నాయకులకు ఇవ్వగా గురువారం హాస్పటల్లో చికిత్స పొందుతున్న రాంబాబును పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, ఎం ఆర్ కె మూర్తి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, సుబ్బయ్య పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు అమ్మవారి కృపకు పాత్రులు కావాలి



కొండపి, మేజర్‌న్యూస్: భక్తులు అందరు అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు సాయి శర్మ అన్నారు. సోమవారం కొండపి పుర వీధుల్లో కామేపల్లి పోలేరమ్మ తల్లి ఉత్సవ రథం భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి ని తమ కోర్కెలు నెరవేరాలని మొక్కుకున్నారు. కార్యక్రమం సాయి శర్మ మాట్లాడుతూ, ధర్మ ప్రచార వారోత్సవాలో భాగంగా అమ్మ వారు రథంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారని చెప్పారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు అందుకోవాలని కోరారు.

## బొర్రా సాంబయ్యను పరామర్శించి నక్కా



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం గోరికపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బొర్రా సాంబయ్య అనారోగ్యంతో బాధపడుతూ, విజయ వాడలోని ప్రైవేట్ వైద్య శాల లో చికిత్స తీసుకుంటున్నారు. గురువారం వైద్య శాల లో సాంబయ్య ను పరామర్శిం చి,ధైర్యం తెలియచేసి, త్వరగా కోలుకో వాలని ఆకాంక్షించి, వైద్యులతో తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాల ని సూచించిన మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ సభ్యులు నక్కా , పార్టీ నాయకులు.

## మాగుంట ఆంతర్యం ఏంటో...?

◆యంపి నిధులు బూచేపల్లి వర్గానికే

◆దర్శిలో హాట్ టాపిక్

దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాస రెడ్డి దర్శి నియోజకవర్గంలో యంపి నిధులను వివిధ పనులకు కేటాయించారు. నియోజకవర్గం పరిధిలోని 167పనులకు 8.65కోట్లును అభివృద్ధి పనులకు యంపి నిధులను నుండి కేటాయిం చారు. అత్యధికంగా ఆర్.డబ్ల్యూ.ఎస్‌కు కేటాయిం చారు. అయితే అనిధులు మొత్తం దర్శిలో బూచేపల్లి వర్గీయలకే దక్కా యి. మాగుంటకు ఒంగోలు పార్లమెంట్ స్థానం ఇవ్వమని వైకాపా అధిష్టానం ఖారకండి చెప్పింది. స్థానిక ఎమెల్యేను కాదని బూచేపల్లి వర్గీయుల కు నిధులు కేటాయించడంపై సర్వత ఉత్కంట నెలకొంది. మాగుంట శ్రీనివాస రెడ్డి, ఆయన తనయుడు టిడిపి లో చేరతారని ప్రచారంలో ఉన్నది. అటు వంటి సమయంలో దర్శి ఎమెల్యే మద్ది శెట్టి వర్గీయలు కాకుండా శివ ప్రసాద్ రెడ్డి వర్గీయులకు నిధులు కేటా యిం చ డం ఏంటి, మాగుంట ఆంతర్యం ఏం టోనని రాజకీయ విశ్లేషకులు అంటు న్నారు.

## నేడు మండల స్థాయి జయహో బీసీల సమావేశం

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ఈనెల 2వ తేది శుక్రవారం సాయంత్రం 03:00 గంటలకు సింగరాయకొండ మండల కేంద్రంలో జయహో బిసి పాకలరోడ్డు నుండి ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కొండేపి నియోజకవర్గ శాసనసభ్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొంటారు. సింగరాయకొండ మండలం, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జీలు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, బిసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చీమకుర్తి కృష్ణ తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరారు.

# పలువురు బిజెపిలో చేరిక

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితులై నరేంద్ర మోడీని మరొకసారి ప్రధానిని చేయాలని ఆకాంక్షతో



యువకులు బిజెపి మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగినది. పార్టీలో చేరిన వారిలో గుండారెడ్డి సుబ్బారెడ్డి, డి.కాసిం, దేశపోయిన శీను, ధనకొండ శీను తదితరులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా పి.వి.కృష్ణారావు మాట్లాడుతూ యువకులు మేధావులు దేశభక్తి గలవారు పార్టీలో చేరి దేశం అభివృద్ధి చెందుటకు దోహదపడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పి.రామచంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు స్థానికమ్మ వెంకటేశ్వర్ రెడ్డి, ఏవి సుబ్బారావు, కామేశ్వరరావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నేడు దద్దాల పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - జడ్పిటిసి గుంటక తిరుపతి రెడ్డి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రకాశం జిల్లా జడ్పిటిసిల సంఘం అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి కోరారు వెలిగండ్ల జెడ్పిటిసి



కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి అధ్యక్షతన కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు నూతనంగా ఎన్నిక కాబడిన కనిగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న పార్టీ శ్రేణులు, వివిధ క్యాడర్లో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాముణ తిరుపతిరెడ్డి, సర్పంచ్ రమణ భాస్కర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రహ్మణ్యం, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఎలిక రమణయ్య, అంకిరెడ్డి, బొబ్బ వెంకటరెడ్డి, కుప్పనబోయిన రమణయ్య, గోపాల్ రెడ్డి, మారం వెంకటేశ్వర్ రెడ్డి, ఆదిరెడ్డి, కేలం శేఖర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ నెల2న జరుగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం మూడు గంటలకు వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం వెలుగు ఏపిఎం ఎం.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిములపు సురేష్ బాబు చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం చేపడు తున్నట్టు ఆయన తెలిపారు. వైసిపి అధికారం వచ్చిన నాలుగో విడత భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. మండల పరిధిలోనిలో ఉన్న స్వయం సహాయక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రిచే నాలుగో విడత వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేపట్టాలని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. ఈ మండలంలో 953 గ్రూపుల గాను ఎనిమిది కోట్ల 56 లక్షలు రుణమాఫీ వర్తిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# అన్ని ఆర్టీసీ గ్యారేజీల్లో 'జనతాగ్యారేజ్'

అద్దంకి, మేజర్ న్యూస్: ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ గ్యారేజీల నందు జనతా గ్యారేజ్ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆదాం సాహెబ్ అన్నారు. ఆయన గురువారం అద్దంకి, మేదరమెట్ల బస్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అద్దంకి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన జనతా గ్యారేజీ పథకం ద్వారా ప్రవేట్ బస్సులకు మరమ్మత్తులు, రీ బటన్ టైర్లు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమలు చేయడం ద్వారా నెలకు 3 లక్షల ఆదాయం పెరుగుతుందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తరువాత ఆదాయ మార్గాలను అన్వేషించిందన్నారు. కార్గో సేవలు కూడా విస్తరించినట్లు తెలిపారు. పార్సిళ్ల ను భద్రంగా, వేగంగా అందిస్తున్నామని అన్నారు. బస్టాండ్ ఆవరణలోని ఖాళీ స్థలాలను అద్దె ప్రాతిపదికన అందిస్తున్నామని ఇప్పటివరకు ఐదు సంవత్సరాల అద్దె ప్రాతిపదికన ఉండేదని, ఇకపై 15 సంవత్సరాల అద్దె ప్రాతిపదికన స్థలాలను అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 37 స్థలాలను ఈ పద్ధతిలో



అద్దెలకు ఇచ్చామన్నారు. ఈ నెలాఖరు నుంచి ఏప్రియల్ నెలాఖరులోగా 425 కొత్త ఎక్స్ప్రెస్ బస్సులు రాబోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బాపట్ల జిల్లా రవాణా అధికారి విజయ్ కుమార్ రెడ్డి అద్దంకి డిపో సహాయ మేనేజర్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తను పరామర్శించిన ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గత నెల 5వ తేదీ కనిగిరిలో రా కదిలి రా



తెలుగుదేశం కార్యక్రమానికి మండల కేంద్రంలోని తెలుగు దేశం కార్యకర్త మల్లె బోయిన రామయ్యకు ప్రమాదవస్తు కాలు ఇరగడంతో చికిత్స అనంతరం ఆయన ఇంటిలో ఉండగా గురువారం నాడు కనిగిరి తెలుగుదేశం ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన కుటుంబానికి సహాయం చేస్తారని తెలిపారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో విద్యుత్ దీపాలు ఏర్పాటు



కందుకూరు,మేజర్‌న్యూస్: మండలం లోని పలుకూరు పంచా యితీలో నూతనంగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో సర్పంచ్ వీరమల్లు శ్రీను విద్యుత్ సరఫరా చేసి దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల ఇంటి కల నెరవేర్చాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హత కలిగిన ప్రతి పేదవానికి జగనన్న కాలనీ ద్వారా గృహాలను మంజూరు చేశారని, వాటిని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహిధర రెడ్డి పార్టీలకతీతంగా ప్రతి నిరుపేదకు కేటాయించి వారి సొంత ఇంటి కల నెరవేర్చారని ఆయన అన్నారు. పలుకూరులో జగనన్న కాలనీలో పలు గృహ నిర్మాణాలు పూర్తయిన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలకు విద్యుత్ సప్లై చేసి దీపాలను వెలిగించడం జరిగిందని ఆయన అన్నారు.



# వేములకోటలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ సెంటర్లు ప్రారంభం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని వేములకోట గ్రామ పంచాయతీ సచివాలయం -1పరిధిలో రైతు భరోసా కేంద్రం, వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ సెంటర్, సచివాలయం-2 పరిధిలో రైతు భరోసాకేంద్రం, వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎంపీపీ పోరెడ్డి అరుణాచంచి రెడ్డి, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీలకు అందవలసిన రిజర్వేషన్ ప్రతిఫలాలను అందించాలి

### బీసీ కమిషన్ చైర్మన్ శంకర్ నారాయణ కు వినతి పత్రం అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: రాజ్యాంగపరంగా బీసీలకు అందవలసిన రిజర్వేషన్ ప్రతిఫలాలను అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ బీసీ కమిషన్ చైర్మన్ శంకర్ నారాయణ కు ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా



అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి వినత పత్రం అందించారు. విజయవాడ బీసీ కమిషన్ కార్యాలయంలో గురువారం ఉదయం చైర్మన్ శంకర్ నారాయణ ను కలసి మెమోరండం అందించారు. రిజర్వేషన్ ప్రతిఫలాలను బీసీలకు అందించే ప్రక్రియలో అధికారులు నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నా రన్నారు. మున్సిపాలిటీ, మేజర్ పంచాయితీలలో షాపింగ్ కాంప్లెక్స్ లలో బీసీలకు రూములు కేటాయింపు చేయాలని, జిల్లా స్థాయిలో బీసీ వెల్ఫేర్ కమిటీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించి నామినేషన్ వర్కులలో కూడా బీసీలకు రాయితీలు అందించే విషయంలో అన్యాయం జరుగుతుం దన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి బీసీలకు న్యాయం జరిగేలా ఆదేశాలు జారీ చేయాలని కమిషన్ చైర్మన్ ను కోరారు. అనంతరం చైర్మన్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా కమిషన్ మెంబర్ గా గురువారం బాధ్యతలు స్వీకరించిన కుందుర్తి గురవాచారి నీ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి తో పాటు రాష్ట్ర కార్యదర్శి పొన్నపల్లి బ్రహ్మానందం, సంఘ నాయకులు ఉన్నారు.

# అంగన్వాడీల విజయోత్సవ సభ

చీరాల, మేజర్ న్యూస్: తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ఎదురెళ్లి పరిష్క రించుకున్నామని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం యూనియన్ అధ్యక్షురాలు ఎలిజిబెత్ రేఖ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు చేసి పోరాటం ప్రతి కార్మికునికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ముఖ్యంగా డిశంబర్ 12వ తేదిన ప్రారంభించిన



ఉద్యమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని విచారం వ్యక్తం చేశారు. ఎన్నో కుట్రలు కుతంత్రాలను దాటుకుని, ప్రభుత్వంతో పోరాడి తమ సమస్యలను పరిష్కరించు కోవడం గర్వకారణమన్నారు. వామ పక్షాల పార్టీలు, ప్రజల సహాయ, సహకారాలతో పోరాటంలో విజయం సాధించామని అందుకు అందరికీ పేరు, పేరున ప్రత్యేక ధన్య వాదాలు అంగన్‌వాడీకార్యకర్తల మందరం తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబురావు, వసంతరావు, జానీభాష తదితరులున్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా జగనన్న పాలన

## వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో ఇంచార్జ్ హనిమిరెడ్డి




అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా జగనన్న పాలన సాగిస్తున్నారని వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో 5432 మంది పొదుపు సంఘాల మహిళలకు 4.28 కోట్ల ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హనిమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రపంచానికే గర్వకారణంగా నిలుస్తాయన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పథకాలను ప్రవేశపెట్టి అమలుపరచడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా జగనన్న పాలన సాగిస్తున్నారని అందరూ ఆయనకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కమిషనర్ శ్రీనివాసులు, నూతన కమిషనర్ రషీద్, చైర్ పర్సన్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ లు పద్మేష్, అనంతలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మెప్మా అధికారిని ఫణి కుమారి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, తదితరులున్నారు.

# షేక్ మహమ్మద్ బుడే మృతి పట్ల ఆమంచి దిగ్భ్రాంతి

మార్టూరు, మేజర్‌న్యూస్: మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్, శ్రీ విఘ్నేశ్వర కూరగాయల మార్కెట్ వర్తకుల సంఘం మాజీ అధ్యక్షులు, సౌమ్యుడు షేక్ మహమ్మద్ బుడే బుధవారం మృతి పట్ల చీరాల మాజీ శాసనసభ్యులు పర్చూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త అమంచి కృష్ణమోహన్ దిగ్భ్రాంతి చెందారు. బుడే మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆమంచి, రావి రామనాథం బాబు గురువారం బుడే మృత దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఆయన కుమారుడు షేక్ మహమ్మద్ రషీద్‌కీ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి మనోధైర్యం కల్పించారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బుడే మార్టూరు ప్రాంతంలోనే కాకుండా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కులమతాలకతీతంగా పలు దేవాలయాలకు సహకారం అందించారని, పలు సేవా కార్యక్రమాలకు చేయూతనిస్తారని,ఆయన కుమారుడు రషీద్ కూడా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని ఆమంచికి కుటుంబ సభ్యులు తెలిపారు. అదే కాకుండా కూరగాయల మార్కెట్ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారని, మార్కెట్లో కార్మికుల సంక్షేమానికి పాటుపడ్డారని చెప్పారు. బుడే మృతిపట్ల స్నేహితులు, పలువురు రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. ఆమంచితో పాటు మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కాలేశావళి, మార్టూరు మండల జెసిఎస్ కన్వీనర్ గన్నెపూడి రవి చందు,బొబ్బేపల్లి గ్రామ పిఎసిఎస్ అధ్యక్షులు ఉప్పలపాటి అనిల్ చౌదరి, బాపట్ల జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రెటరీ గడ్డం మస్తాన్ వలి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకోలు వెంకటేశ్వర్లు, కారుచోల సులేమాన్, ఎస్సీ నాయకులు మైలా నాగేశ్వర రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.




# ప్రజా ఉద్యమాలకు అండగా సిపిఎం పార్టీ

దొనకొండ, మేజర్‌న్యూస్: ప్రజా ఉద్యమాలకు అండగా సిపిఎం పార్టీ నిలుస్తుందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు సాగిస్తున్న సిపిఎంకు ప్రజలు ఇచ్చే విరాళాలే ఆధారమని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అన్నారు. స్థానిక వివిపురంలో గురువారం ఉద్యమ నిధికోసం సిపిఎం కార్యకర్తలు ఇంటింటికి తిరిగి విరాళాలుసేకరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాను వెనక బడిన జిల్లాగా గుర్తించాలని, జిల్లాలో కరువు, వలసలు నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు, ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అందుకోసం సిపిఎం అనేక ఉద్యమాలు చేసిందన్నారు. పెరుగుతున్న ధరలు అరికట్టాలని, పాలకులు ప్రజల మీద మోపుతున్న భారాలను నిలువరించాలని, నిత్యం అనేక ఉద్యమాలు సిపిఎం చేస్తుందన్నారు. ప్రజలు త్యాగాలతో స్థాపించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుంటే సిపిఎం అడ్డుకునేందుకు అనేక ఉద్యమాలు చేసిందని తెలిపారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులు చట్టాలను పాలకుల నిర్వీర్యం చేస్తుంటే పరిరక్షించుకునేందుకు సిపిఎం నిలబడుతున్నదని తెలిపారు. ప్రజల మధ్య మతసామరస్యం వర్ధిల్లాలని, మతోన్మాదం నశించాలని సిపిఎం కృషి చేస్తున్నదని తెలిపారు. నిత్యం ప్రజలు, ప్రజా సమస్యలు, ప్రజా ఉద్యమాలే ప్రధాన వ్యాపకంగా సిపిఎం ఉందని తెలిపారు. కార్మికులు కర్షకుల హక్కుల కోసం వారి పక్షాన నిలబడిం దన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం దర్శి నియోజకవర్గ నాయకులు తాండవ రంగారావు, దొనకొండ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, కుందుర్తి అనిల్, కర్ణ కృష్ణ, యం.అంజిబాబు, మేళం సంతోష్, బండారు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# డానియేల్‌కి అమర్నాధ్ నివాళులు

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనేత యం గౌరీ అమర్నాధ్ సీనియర్ నాయకుడు అయిన పండ్లూరి డానియేల్‌కి ఘన నివాళులు అర్పించారు. స్థానిక విఠల్ నగర్‌కు చెందిన పండ్లూరి డానియేల్ మరణించిన విషయం తెలుసుకున్న గౌరీ అమర్నాద్ నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య సూచనల మేరకు డానియేల్ నివాస గృహానికి గురువారం చేరుకున్నాడు. ఈ సందర్భంగా గౌరీ అమర్నాధ్ డానియేల్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం డానియేల్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో డేటా నాగేశ్వరరావు తదితర టిడిపి నాయకులున్నారు.



# నక్క లక్ష్మయ్యకు అమర్నాధ్ పరామర్శ

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్య తనయుడు అయిన యువనేత గౌరీ అమర్నాధ్ నక్క లక్ష్మయ్యను పరామర్శించారు. మండలంలోని బుర్లవారిపాలెం పంచాయితీ పరిధిలో ఉన్న



యానాదికాలనీ పంపు షెడ్డు సంఘం వద్ద నక్క లక్ష్మయ్య కుమార్తె ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న యువనేత గౌరీ అమర్నాధ్ గురువారం నక్క లక్ష్మయ్య నివాస గృహానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా గౌరీ అమర్నాధ్ నక్క లక్ష్మయ్యను పరామర్శించి, తమ వంతు ఆర్ధిక సాయం అందజేశాడు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో సత్తా చాటిన వైఏ కాలేజ్ విద్యార్థినీలు

చీరాల, మేజర్ న్యూస్: వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు విశ్వ విద్యాలయ స్థాయి క్రీడల్లో సత్తాను చాటారని ప్రిన్సిపాల్ సిహెచ్ రమణమ్మ ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన సభను ఏర్పాటుచేశారు. ఈ



సందర్భంగా ప్రిన్సిపాల్ రమణమ్మ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం స్థాయి క్రాస్ కంట్రీ పరుగు పోటీలలో మా కళాశాల విద్యార్థినీలు మూడో సారి కూడా గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను సాధించడం ఆనంద దాయకమని అన్నారు. అదే విధంగా ఆడుధాం ఆంధ్ర పోటీల్లో కూడా తమ కళాశాల విద్యార్థినీలు తమ ప్రతిభను చాటుకుని ప్రధమ స్థానం లో నిలిచి కప్పును సాధించారని గుర్తు చేశారు. విద్యార్థులను అభినందించిన వారిలో పీడీ నీలాకుమారి, వేణు తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ జన్మదిన వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సి.ఎస్.పురం జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ జన్మదిన వేడుకలను గురువారం స్థానిక జడ్పీటిసి క్యాంపు కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానుల ఆనందోత్సాహాల మధ్య వైసీపి జిల్లా కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచి పెట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ పెద్దల సహకారంతో ప్రజల ఆశీస్సులతో జడ్పీటిసిగా మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజాభిమానం పొందుతున్నారని ప్రజలు నాయకుల ఆశీస్సులు పొంది జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ మరింత అభివృద్ధి చెంది ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, మండల వైసీపి యూత్ అధ్యక్షుడు బోర్రాజు రమణయ్య, బత్తుల కొండయ్య, సంగిశెట్టి వాసు, బోయిన మహేంద్ర, తోట రమేష్, లక్ష్మయ్య, యస్.మధు, రాగసాని పుల్లయ్య, పెద్దన్న, రాంబాబు, నారాయణ, పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంచలంచెలుగా ఎదిగిన బెల్లం సత్యనారాయణ

### - చింతలపాలెంలో మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ జన్మదిన వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని చింతలపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ జన్మదిన వేడుకలు గురువారం తన నివాసంలో ఈ వేడుకలు నిర్వహించారు. దీంతో మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు. అయితే ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన బెల్లం సత్యనారాయణ 1981లో రాజకీయాల్లోకి చేరారు. అప్పటి నుంచి ఇప్పటిదాకా అంచలంచలుగా ఎదుగుతూ పలు ఉన్నతమైన పదవులు పొందారు. ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి బాట తన బాట ఇది జగమెరిగిన సత్యం అయితే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి బెల్లం సత్యనారాయణ సన్నిహితుడు అయితే ఒంగోలు ఎంపీ మాగుంట సహకారంతో ఇప్పటివరకు ఈ మండలంతోపాటు కొండేపి నియోజకవర్గంతోపాటు జిల్లాలో కూడా పలు ఉన్నతమైన పదవులు పొందేందుకు మాగుంట సహకారం అని వారి సేవలు మనవలేమని మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ తెలిపారు. సర్పంచ్ నుంచి ఎంపీపీ కొండేపి నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ డిసిసి అధ్యక్షులు ప్రస్తుతం ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ పదవులతో ఈ మండలంలో ఆరితేరిన వ్యక్తి బెల్లం సత్యనారాయణని చెప్పుకోవచ్చు. ఇటువంటి మరెన్నో ఉన్నతమైన పదవులు పొందుతూ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని గ్రామ వైసిపి నాయకులు, మాజీ స్వర్గీయ మండల వైసీపీ కన్వీనర్ మాజీ జడ్పిటిసి పాడిబండ్ల వేణుగోపాల్ బెల్లం సత్యనారాయణ జన్మదిన వేడుకలు తెలియపరిచారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ మాట్లాడుతూ తనకు రాజకీయాలు వచ్చిన తర్వాత మాగుంటతోనే రాజకీయం మొదలుపెట్టినట్టు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# షేక్ మహమ్మద్ బుడేకి వర్తక సంఘం అధ్యక్షులు కన్నెగంటి నివాళి

మార్టూరు, మేజర్‌న్యూస్: మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్, శ్రీ విఘ్నేశ్వర కూరగాయల మార్కెట్ వర్తకుల సంఘం మాజీ అధ్యక్షులు షేక్ మహమ్మద్ బుడే బుధవారం మృతిచెందారు. మృతి విషయం తెలుసుకున్న శ్రీ విఘ్నేశ్వర కూరగాయల మార్కెట్ వర్తకుల సంఘం అధ్యక్షులు కన్నెగంటి శ్రీనివాసరావు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మృతికి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన చేసిన పలు సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. మార్టూరు కూరగాయల మార్కెట్ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారని తన స్నేహితులతో పంచుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు బొప్పూడి నాగేశ్వరావు ఉన్నారు.



## ప్రాంతీయ వైద్యశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంను పురస్కరించుకొని గిద్దలూరు ప్రాంతీయ వైద్యశాలలో ఈనెల 5వ తేదీ సోమవారం క్యాన్సర్ రోగుల కోసమై స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనదని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు తెలిపారు. ఆస్పత్రి రక్త నిల్వ కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ క్యాన్సర్‌తో బాధ పడుతున్న వ్యక్తులకు అదనపు రక్తం లేదా ప్లేట్లెట్స్ వంటి కొన్ని భాగాలు అవసరం కావచ్చు. క్యాన్సర్ రోగులలో కొన్ని రకాల క్యాన్సర్ జబ్బులు, క్యాన్సర్ చికిత్సలో భాగంగా ఆపరేషన్ లేదా కీమోథెరపీ ద్వారా కొన్నిసార్లు రక్తహీనత, ప్లేట్లెట్స్ తక్కువ అవుతుంటాయి. ఔషధంలా కాకుండా ప్రయోగశాలలో రక్త ఉత్పత్తులను తయారు చేయలేము. ఇటువంటి రోగులలో రక్తాన్ని తిరిగి నింపడానికి ఆరోగ్యకరమైన దాతల నుండి రక్తం అవసరం. 18 నుండి 60 సంవత్సరాలు వయస్సు, 45 కేజీల బరువు హిమోగ్లోబిన్ 12.5 గ్రాములు ఉన్న ఎవరైనా తమ జీవితకాలంలో మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా ఏ ఇబ్బంది లేకుండా రక్తదానం చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే గిద్దలూరు ప్రభుత్వాసుపత్రిలోని వైద్యులు మరియు సిబ్బంది సుమారుగా 30 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారని, ఇంకా గిద్దలూరు, పరిసర ప్రాంత ప్రజలు రక్తదాన శిబిరంలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని ప్రాంతీయ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు విజ్ఞప్తి చేశారు.



## బాధ్యతలు స్వీకరించిన సీఐ దాసరి ప్రసాద్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక సర్కిల్ నూతన సిఐగా దాసరి ప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సీఐగా పనిచేసిన దేవ ప్రభాకర్ గుంటూరు లాలాపేటకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతన సిఐగా దాసరి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. గిద్దలూరు సర్కిల్ పరిధిలోని కొమరోలు, గిద్దలూరు, రాచర్ల మండలాలలో ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే 9121102187 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సీఐ దాసరి ప్రసాద్ తెలిపారు.



## శ్రీ గంగా పార్వతి రామలింగేశ్వర స్వామి కొండేపిలో గ్రామోత్సవం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ధర్మ ప్రచార వారోత్సవాలు



సందర్భంగా ఏడవ రోజున గురువారం కొండేపిలో శ్రీ గంగా పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో ఆలయ ఈవో ఏ సాంబశివరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్టు పోలేరమ్మ దేవస్థానం ఈవో ఆర్.శివశంకర్ తెలిపారు. ఈ గ్రామ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని మొక్కులు చెల్లించినట్లు ఆయన తెలిపారు.

## నూతన సీఐగా దాసరి వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా దాసరి వెంకటేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు.నూతన సీఐ వెంకటేశ్వరరావును కనిగిరి సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పోలీస్ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు శాంతియుతమైన వాతావర ణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గతంలో ఎన్నికల సందర్భంగా కేసులు నమోదైన, రౌడీ షీటర్లుగా ఉన్న వారిపై గట్టి నిఘా ఉంచుతామన్నారు. కనిగిరిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# వైయస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కులు పంపిణీ : పానెం హనిమిరెడ్డి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండపంలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన డ్వాక్రా మహిళలకు బల్లికురవ మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ఐదు సంవత్సరాలలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పూర్తి రుణమాఫీ చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుర్రం రంగారావు, కట్టా సుధాకర్, కల్లి ప్రసాద్ రెడ్డి, ఏల్చూరి రవీంద్ర, హరిబాబు, ధూళిపాళ్ల రామయ్య, మాదాల శివన్నారాయణ, జూపల్లి రాఘవరావు, అశోక్, మండల నాయకులు వైసిపి నేతలు, కార్యకర్తలు, హనిమిరెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో ఎస్ఐలు బదిలీలు

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో పలు మండలకు సంబందించిన ఎస్ఐలు బదిలి అయ్యారు. దర్శి ఎస్ఐగా శ్రీమన్నారాయణ, ముండ్లమూరు ఎస్ఐగా నాగరాజు, దొనకొండ ఎస్ఐగా సంపత్ కుమార్, కురిచేడు ఎస్ఐగా సుమన్ నియమిస్తూ జిల్లా ఎస్పి మల్లికా గార్గ్ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు, మూడు రోజుల్లో ఉద్యోగ విధులలో చేరతారు.

## విజయశ్రీలో పేదలకు రాయితీపై వైద్యసేవలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, విజయశ్రీ హాస్పటల్ నిర్వాహకులు డా.డి.వెంకటే శ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హాస్పటల్‌లో ప్రతినెలా 1వ తేది తెల్లరేషన్ కార్డు దారులకు 50 శాతం రాయతీతో అందించే వైద్య పరీక్షలు 42 మంది వినియోగించుకున్నారు. వీరిలో 42 మంది ఓపి విభాగంలో రాయితీ పొందారు. దీర్ఘకాలిక అన్నవాహిక, జీర్ణాశయం సమస్యలు ముఖ్యంగా అల్సర్, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షను 23 మంది వినియోగించుకున్నారు. వీరిలో నలుగురికి అల్సర్ జబ్బుగా నిర్ధారించారు. పెద్ద పేగు దీర్ఘకాలిక వ్యాధులు, క్యాన్సర్‌కు చేసే కొలనోస్కోపి ఇద్దరికి చేయడం జరిగింది. రక్తపరీక్షలు 38 మంది వినియోగించుకున్నారు. ఓపి విభాగంలో రాయితీ 630, గ్యాస్ట్రోస్కోపి విభాగంలో రాయితీ రూ.23000లు, బ్లెడ్ టెస్ట్‌లు రాయితీ రూ.22800లు, మొత్తం రాయితీ రూ.56100లు ఈ క్యాంపు నందు రాయతీ పొందారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతినెలా 1వ తేదిన అందరూ ఉపయోగించుకోవాలని డా.డి.వెంకటేశ్వర్లు కోరారు.





## ఎంపిడిఓగా మహేష్ బాబు బాధ్యతలు స్వీకరణ

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.మహేష్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాబోవు సాధారణ ఎన్నికల సందర్భంగా సొంత జిల్లాలో పని చేయుచున్న ఎంపీడీఓలను ప్రక్క జిల్లాలకు బదిలీలలో భాగంగా గుంటూరు జిల్లా క్రోసూరు ఎంపీడీఓగా పని చేయుచున్న బి.మహేష్ బాబును కనిగిరి ఎంపీడీఓ నియమించారు.



## నూతన ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన హనిమిరెడ్డి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని నూతన ఎంపిడిఓగా హనిమిరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల బదిలీల్లో భాగంగా గుంటూరు జిల్లా ఎడ్లపాడు మండలం నుంచి ఎంపీడీఓల బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీఓ బ్రహ్మయ్య ఎన్నికల బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు రాజకీయ నాయకులు తదితరులు ఎంపిడిఓ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## నూతన సిఐగా సుబ్బారావు బాధ్యతలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: పట్టణ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సూరేపల్లి సుబ్బారావు ఉద్యోగ బాధ్యతలు గురువారం చేపట్టారు. సీఐ సుబ్బారావు వెంకటగిరి నుండి బదిలీపై త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులలో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న బి.పాపారావు నెల్లూరు జిల్లా గూడూరుకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ సుబ్బారావు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఏ విషయమైనా సమస్యలను తమ దృష్టికి స్వయంగా తీసుకురావచ్చని వాటి పరిష్కారానికి ప్రజా సహకారం కూడా అవసరమని అందరికీ అందుబాటులో ఉంతనని సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు అన్నారు.



## జె. పంగులూరు ఎంపీడీవో గా కె.మ్యాత్యుబాబు

పంగులూరు, మేజర్ న్యూస్: ఎన్నికల నేపథ్యంలో జరిగిన మండల పరిషత్ అభివృద్ధి అధికారుల బదిలీలో భాగంగా జె పంగులూరు మండల పరిషత్తు అభివృద్ధి అధికారిగా కె మ్యాత్యుబాబు బుధవారం విధుల్లో చేరారు. వీరు ఉమ్మడి గుంటూరు జిల్లా రొంపిచర్ల మండలం నుండి జె పంగులూరు మండలానికి బదిలీ లో భాగంగా విధుల్లో చేరగా సిబ్బంది సెక్రటరీలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మ్యాత్యుబాబు మాట్లాడుతూ విధుల నిర్వహణలో ఎలాంటి పక్షపాతం లేకుండా నిర్వహిస్తానని, మండల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.



## కాంగ్రెస్ నుండి మాజీ ఎంపిపి కోవెలకుంట్ల పోటీకి సిద్ధం

పొదిలి,మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అదేశిస్తే కొండపి,సంతనూతలపాడు,యర్రగొండపాలెం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడేందుకు సిద్దంగా ఉన్నాన్నారు.2014లో పొదిలి ఎంపిపిగా గెలిచి మండలానికి ఎన్నో సేవలందించానన్నారు.ప్రజలలో అనునిత్యం ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న తనకు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు.తనకు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గంలోని ప్రజలకు మరిన్ని సేవలు అందించడంతో పాటు అభివృద్ధి చేసి చూపిస్తానని హామీనిచ్చారు.



## శుభకార్యంలో కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు గురువారం జరిగిన ఓ శుభకార్యంలో పాల్గొన్నారు. మండలంలోని జాండ్రపేట కృష్ణా నగర్‌లో ఎరిచర్ల సంతోష్‌బాబు నూతన గృహ



ప్రవేశానికి ముఖ్య అతిధిగా కరణం వెంకటేష్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు ఎరిచర్ల సంతోష్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు ఆసాది అంకాల రెడ్డి, పృధ్వి ధనుంజయ్, గోలి నాగరాజు, పర్వతనేని శ్రీనివాసరావు, గుంటూరు వెంకట సుబ్బారావు, పిక్కి నారాయణ, మంకెన అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# దామచర్ల గెలుపే మా లక్ష్యం

### 4, 18వ డివిజన్లలో వైసీపీను వీడిన 30 ముస్లీం కుటుంబాల యువత

### పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వచ్చే ఎన్నికల్లో దామచర్ల గెలుపే లక్ష్యంగా పని చేస్తామని ముస్లీం యువత పేర్కొన్నారు. నగరంలోని 4, 18వ డివిజన్‌లో వైసీపీకి సంబంధించిన 30 ముస్లీం కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గురువారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో వైసీపీ ముస్లిం యువతకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఒంగోలులో టిడిపి గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఒంగోలు అభివృద్ధి కోసం మీరంతా పార్టీలోకి రావడం చాలా సంతోషకరం అని వారికి తెలిపారు. బూత్ స్థాయిలో పని చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారు షేక్ ముసిమిల్, షేక్ ఆశిక్, షేక్ ఆబిత్, ఆత్మకూరు మోహన్‌రాజు, షేక్ హర్షద్, షేక్ రహ్మాన్, షేక్ సయ్యద్ కరిముల్లా, సయ్యద్ ఖాదర్, ఏడుకొండలు, పొగడ్తి గోపి, షేక్ నాగూర్, షేక్ రషీద్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షైక్ కపిల్ బాషా, షైక్ అమ్ములా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3న శ్రీగిరిలో వకుళారాధన-కూచిపూడి నృత్య ప్రదర్శన

ఒంగోలు, మేజర్‌న్యూస్: వకుళారాధన (ఆలూరు సీతారామమ్మ ఆరాధనోత్సవం) సందర్భంగా మంగళంపల్లి ఆలేఖ్య ప్రభ, ఆలూరు శ్రీనిధిలచే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని ఈ నెల 3వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు వెల్లడించారు.







# జిల్లా సంయుక్త కలెక్టర్‌గా రోణంకి గోపాలకృష్ణ బాధ్యతలు

### జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కు పుష్ప గుచ్ఛం అందజేత

### జేసీకి అభినందనలు తెలిపిన వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించడానికి చర్యలు తీసుకుంటామని నూతన జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాల క్రిష్ణ వెల్లడించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు, అధికారులు అందరి సహకారంతో ప్రభుత్వం కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విజయవాడలోని సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్‌గా పనిచేసి ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాల క్రిష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈయన 2017 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన వారు. తొలుత జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలసి పూల బోకెను అందచేశారు.

అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఒంగోలు ఆర్డీఓ విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి చిరంజీవి, ఒంగోలు తహసీల్దార్ మురళి, పలువురు అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది జాయింట్ కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

# నా గెలుపు మీ బాధ్యత...మీ అభివృద్ధి నా బాధ్యత

### – వైసిపీకి బుద్ది చెప్పాలి, టిడిపికి పట్టం కట్టాలి

### 50వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్'కు విశేష ప్రజా స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్: మళ్లీ టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంతో పాటు ఒంగోలు అభివృద్ధి చెందుతోందని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని నగరంలోని 50వ డివిజన్‌లో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ



కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కమ్మ వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వరెడ్డి, బండారు మదన్, డివిజన్ అధ్యక్షులు చింతపల్లి రాంబాబు, తమిశెట్టి శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దామచర్ల సత్య ఆధ్వర్యంలో తెదేపాలోకి చేరిక





మద్రిపూడి, మేజర్‌న్యూస్: మద్రిపూడి మండలం వల్లయపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దామచర్ల సత్య ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా సత్య పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వైసీపీ ఉప సర్పంచ్ ముకుంద రమణయ్య, వార్డ్ మెంబర్ మన్నం రాజయ్య, వార్డ్ మెంబర్ బత్తుల రమణయ్య, వైసీపీ ఎక్స్ డీలర్ జాజులు కొండయ్యలతో పాటు వారి కుటుంబాలు పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో మద్రిపూడి మండల టిడిపి కన్వీనర్ చేరెడ్డి నరసారెడ్డి, సీనియర్ నాయకులు యర్రమోతు శ్రీనివాసులు మాజీ జెడ్పీటిసి తుళ్లూరి నరసింహారావు, అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, నాయకులు కొండ కోటిరెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ కుటుంబ సభ్యుడిగా ఆదరించండి: ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: మీ కుటుంబ సభ్యుడిగా ఆదరించండి కనిగిరి నియోజకవర్గంను అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో టౌన్ అధ్యక్షుడు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ మునిసిపాలిటీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సరైన పాలకుడిని ఎన్నుకోకపోతే భవిష్యత్తు తరాలకు నష్టం జరుగుతుందన్నారు.ప్రతి టిడిపి కార్యకర్త 100 ఓట్లకు బాధ్యత తీసుకుని పనిచేస్తే కనిగిరి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ జండా ఎగురవేయడం సునాయాసం అని తెలిపారు. పార్టీకోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని చెప్పారు. అందరినీ సమన్వయంతో కలుపుకుపోవాలని సూచించారు. కనిగిరి నియోజకవర్గంలో టిడిపి విజయం సాధిస్తే ఐదు గ్యారెంటీలకు టిడిపి అధినేత చంద్రబాబు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టాప్ 5లో



నిలిచిన బూత్ ఇన్చార్జ్‌లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈవిస్తృతస్థాయి సమావేశంలో టిడిపి నాయకులు రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, వివిఆర్ మనోహరరావు, ఐవి నారాయణ, తిరుపాలు, షరీఫ్, బుల్లా బాలబాబు, షేక్ సంధాని, యడవల్లి శ్రీనివాసులురెడ్డి, ఎం.చెంచిరెడ్డి, జి.ఖాదర్, షేక్ అహ్మద్, కె.శ్రీరాములు యాదవ్, కె.సురేష్, జాన్సన్, రిజ్వాన్ అరుణ, వాజిదా, తులసి, పార్వతి పాల్గొన్నారు.



# దామచర్లకు అండగా ఉంటాం....మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం

### 15వ డివిజన్‌లో 'నారీ కోసం – నాగ సత్యలతమ్మ'లో మహిళలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో దామచర్లకు అండగా ఉంటాం, మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని మహిళా లోకం ముక్తకంఠంతో చెప్పారు. 'నారీ కోసం - నాగ సత్యలతమ్మ' కార్యక్రమంలో భాగంగా దామచర్ల నాగసత్యలత గురువారం సాయంత్రం ఒంగోలు నగరంలోని 15వ డివిజన్‌లో నిర్వహించారు.

మహిళలుతో మాట్లాడారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. సమస్యలపై మాట్లాడుతూ నాడు వైసిపీకి ఓటు వేసి తప్పు చేశాము, వచ్చే ఎన్నికల్లో దామచర్లకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. మళ్లీ ఎమ్మెల్యేగా దామచర్లను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక 15వ డివిజన్‌లోని ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

